# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
ప్రతీ క్షణం.. ప్రజల పక్షం






సంపుటి: 01 | సంచిక: 331 | హైదరాబాద్ | ఆదివారం | 18-05-2025 | పేజీలు: 08


## జూన్ మొదటి వారంలో కేబినెట్ విస్తరణ..

మంత్రివర్గ విస్తరణపై మహేశ్ కుమార్ గౌడ్ అభిప్రాయం

కొండా సురేఖ వ్యాఖ్యలపై క్లారిటీ

సోషల్ మీడియా ఫేక్ న్యూస్ చర్యలు : మహేశ్ గౌడ్






# కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

ఆర్థిక క్రమశిక్షణ మా ఆడబిడ్డల సొంతం

వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నాం

దేశానికి మహిళలు ఆదర్శం

మీ రేవంతన్నగా ప్రోత్సాహం అందిస్తా..

మహాలక్ష్మి పథకంతో లాభాల

బాటలో ఆర్టీసీ-సీఎం రేవంత్ రెడ్డి

వీ-హబ్ విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాం ప్రారంభం



## త్వరలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ..

హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష..

వర్షాకాలంలో వచ్చే సమస్యలను తగ్గించాలని కీలక సూచనలు..

త్వరలోనే కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తాం: మంత్రి పొన్నం



## పాక్‌కు గూఢచర్యం చేస్తోన్న యూట్యూబర్ అరెస్ట్..

గూఢచర్యం కేసులో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్..

పాకిస్తాన్ కోసం స్పైగా పనిచేస్తున్న జ్యోతి..

పలుమార్లు పాకిస్తాన్ సందర్శన..

యూట్యూబ్, ఇన్‌స్టాలో లక్షల్లో ఫాలోవర్స్..



## ఆప్పుడు నలుగురూ.. ఇప్పుడు నలుగురే..

- హరీష్ రావు పార్టీ పెడతారనే ప్రచారం జరుగుతుంది..
- సయోధ్య కోసం హరీష్ రావు ఇంటికి కేటీఆర్ వెల్లాడు..
- బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నలుగురూ.. ఇప్పుడు నలుగురే: ఆది శ్రీనివాస్




## బోర్డు తిప్పేసిన సాఫ్ట్‌వేర్ కంపెనీ కేసులో సంచలన విషయాలు..

కనీసం ఆఫీస్ కూడా ఏర్పాటు చేయకుండానే..

నిరుద్యోగులకు ఎరవేసిన కేటుగాళ్లు..

భారీ మొత్తంలో డబ్బుతో నిందితుల పారిపో

యినట్లు తెలిపిన గచ్చిబౌలి పోలీసులు..




## మెట్రో టికెట్ రేట్స్ పెంపు..

### ధరలు తగ్గించాలని బీఆర్ఎస్ డిమాండ్

పెంచిన మెట్రో టికెట్ ధరలు తగ్గించాలని బీఆర్ఎస్ డిమాండ్..

ధరలు పెరుగుదలతో పేద, మధ్య తరగతి ప్రజలపై భారం పడుతుంది..

మెట్రోను నడపడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదు: బీఆర్ఎస్



## "ఒసామా బిన్ లాడెన్" హత్య లాగే భారత్ చేసి చూపించింది..

- ఆపరేషన్ సిందూర్‌పై ఉప రాష్ట్రపతి ప్రశంసలు..
- ఒసామా బిన్ లాడెన్‌ని యూఎస్ చంపిన ఘటనతో పోలిక..



## తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికకు పరిచయం చేశాం..

క్రీడల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగింది..

నూతన క్రీడా విధానంపై సీఎం రేవంత్ ప్రత్యేక ప్రణాళికలు..

తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికకు పరిచయం చేశాం: మంత్రి జూపల్లి

హైదరాబాద్, మే 17 (ప్రజాక్షేత్రం)::

హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి స్టేడియంలో ప్రపంచ సుందరీమణులతో నిర్వహించిన స్పోర్ట్స్ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఒకప్పుడు క్రీడల్లో మహిళల ప్రాతినిధ్యం నామమాత్రంగానే ఉండేది.. కానీ ఇప్పుడు ప్రాతినిధ్యం స్థాయి నుంచి పతకాలు అందించే స్థాయికి ఎదిగారని అన్నారు. పురుషులతో సమానంగా క్రీడల్లో పోటీ పడుతూ, ప్రజాదరణ పొందుతున్నారని తెలిపారు. శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడు మానసిక స్థైర్యం పెరుగుతుంది.. అది మనం ఏదైనా సాధించేలా చేస్తుందన్నారు మంత్రి జూపల్లి. ఇక, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నూతన క్రీడా విధానంపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారు.. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్

..మిగతా 2లో



## కాంట్రాక్టర్లు ముందుకు వస్తలేరు

ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధిపై మంత్రి సీతక్క సమీక్ష..

అటవీ, అభయారణ్య చట్టాలకు లోబడి పనులు పూర్తి చేయాలి..

ప్రభుత్వం నిధులు విడుదల చేసిన కాంట్రాక్టర్లు ముందుకు వస్తలేరు: మంత్రి సీతక్క





## మా అందరికీ రథసారథి కేసీఆర్..

పార్టీలో ఎవరి మధ్య విభేదాలు లేవు..

మేమంతా కలిసికట్టుగా పార్టీ కోసం పని చేస్తున్నాం..

పార్టీలో ఎవరి మధ్య ఎలాంటి విభేదాలు లేవు: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



## త్వరలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ..

- హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష..
- వర్షా కాలంలో వచ్చే సమస్యలను తగ్గించాలని కీలక సూచనలు..
- త్వరలోనే కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తాం: మంత్రి పొన్నం

హైదరాబాద్ మే 17(ప్రజాక్షేత్రం):

హైదరాబాద్ నగర అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన జీహెచ్ఎంసీ సమీక్ష సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధి పనులపై చర్చించాం అని తెలిపారు. ప్రాజెక్టులను వేగంగా ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించాను.. వర్షాకాలంలో వచ్చే సమస్యలను తగ్గించేలా క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించాం.. ఇక, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేస్తాం.. స్ట్రీట్ లైట్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం.. అలాగే, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఇప్పటి వరకు ఇంటిని ఆక్యూపై చేసుకొని వారి విషయంలో ఏం చేయాలనే అంశంలో ఆలోచిస్తున్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

ఇక, తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు త్వరలో పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు. అలాగే, మెట్రో టికెట్ ధరల పెంపుపై కూడా తన దృష్టికి వచ్చిందని అన్నారు. వయబుల్ కాని కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్లుగా వారు చెబుతున్నారు..దానిపై ప్రభుత్వం సమీక్ష చేస్తుంది.. హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రిగా నేను కూడా ఛార్జీలు తగ్గించమని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేస్తాను అని వెల్లడించారు.

## బోర్డు తిప్పేసిన సాఫ్ట్‌వేర్ కంపెనీ కేసులో సంచలన విషయాలు..

- కనీసం ఆఫీస్ కూడా ఏర్పాటు చేయకుండానే.. నిరుద్యోగులకు ఎర వేసిన కేటుగాళ్లు..
- భారీ మొత్తంలో డబ్బుతో నిందితుల పారిపోయినట్లు తెలిపిన గచ్చిబౌలి పోలీసులు..

హైదరాబాద్ మే 17(ప్రజాక్షేత్రం):

హైదరాబాద్ మహానగరంలోని గచ్చిబౌలిలో సాఫ్ట్‌వేర్ కంపెనీ పేరుతో బోర్డు తిప్పేసిన కేసులో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. ప్యూరో పాల్ క్రియేషన్స్ అండ్ ఐటీ సొల్యూషన్స్ పేరుతో నకిలీ కంపెనీ ఏర్పాటు చేశారు.. అయితే, కనీసం ఆఫీస్ కూడా ఏర్పాటు చేయకుండానే.. నిరుద్యోగులకు కేటుగాళ్లు ఎర వేశారు. ఫేక్ లొకేషన్ ను సదరు నిరుద్యోగులకు పంపించినట్లు గుర్తించారు. ఆ ఫేక్ కంపెనీ ఏర్పాటు చేసిన టీంలో మాజీ ఐటీ ఉద్యోగులు, హెచ్ఆర్ లు ఉన్నట్లు గచ్చిబౌలి పోలీసులు పేర్కొన్నారు. ప్రొఫెషనల్ గా ఐడీ కార్డ్స్, అపాయింట్మెంట్ లెటర్లు సృష్టించి నిరుద్యోగులకు ఇచ్చారు మోసగాళ్ళు.. నిజమేనని నమ్మి లక్షల రూపాయలు కట్టారని పోలీసులు తెలిపారు.

అయితే, ఒక్కొకరి నుంచి సుమారు 2 లక్షల నుంచి రెండున్నర లక్షల రూపాయల వరకు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. సుమారు 200 మంది వరకు బాధితులు ఉన్నారు. దాదాపు 4 కోట్ల రూపాయలు కాజేసి ఆ కేటుగాళ్లు బోర్డు తిప్పేసినట్లు పేర్కొన్నారు. ఇక, బాధితుల ఫిర్యాదుతో ఇప్పటికే కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు.. కంపెనీ ఏర్పాటు చేసిన మోసగాళ్ల కోసం గాలిస్తున్నారు. బోర్డు తిప్పేసి ఇప్పటికే వేర్వేరు ప్రాంతాలకు ఆ మోసగాళ్లు పారిపోయి ఉంటారని పోలీసులు చెబుతున్నారు.

## "ఒసామా బిన్ లాడెన్" హత్య లాగే భారత్ చేసి చూపించింది..

- ఆపరేషన్ సిందూర్‌పై ఉప రాష్ట్రపతి ప్రశంసలు..
- ఒసామా బిన్ లాడెన్‌ని యూఎస్ చంపిన ఘటనతో పోలిక..

నేషనల్ బ్యూరో మే 17(ప్రజాక్షేత్రం):

భారత్ పాకిస్తాన్‌పై నిర్వహించిన "ఆపరేషన్ సిందూర్"ని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ ప్రశంసించారు. పాకిస్తాన్ లోకి దూరి అమెరికన్ దళాలు అల్ ఖైదా చీఫ్ " ఒసామా బిన్ లాడెన్"ని చంపిన ఆపరేషన్‌తో పోల్చారు. పాకిస్తాన్‌లోని 9 ఉగ్రస్థావరాలపై భారత్ చేసిన దాడిని "ఎప్పుడు జరగని లోతైన సరిహద్దు దాడి"గా అభివర్ణించారు. ఈ దాడిలో 100 మందికి పైగా ఉగ్రవాదుల్ని భారత్ హతమార్చింది. దీనిని సెప్టెంబర్ 11, 2021లో జరిగిన అమెరికా దాడితో పోల్చారు.

ఒసామా బిన్ లాడెన్ పేరు నేరుగా చెప్పకుండా, మే 2, 2011న, అమెరికాలో సెప్టెంబర్ 11 దాడులకు ప్లాన్ చేసిన ప్రపంచ ఉగ్రవాదిపై అమెరికా దళాలు ఇదే విధంగా వ్యవహరించాయని ఆయన అన్నారు. "భారత్ దీన్ని చేసింది. ప్రపంచానికి తెలియకుండానే దీన్ని చేసింది" అని జగదీప్ ధన్‌కర్ అన్నారు. శాంతి స్ఫూర్తిని కొనసాగిస్తూనే, ఉగ్రవాదంపై దాడి చేయడమే లక్ష్యంగా కొత్త విధానం నిర్ణయించబడిందని చెప్పారు. మొదటిసారిగా జైషే మహ్మద్, లష్కరే తోయిబా స్థావరాలపై బలమైన దాడులు జరిగాయని అన్నారు. దాడులు అత్యంత ఖచ్చితమైన దాడులని, ఉగ్రవాదులకు మాత్రమే హాని జరిగిందని అన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బీహార్ నుండి ప్రపంచ సమాజానికి సందేశం ఇచ్చారని ధంఖర్ అన్నారు. "అవి ఖాళీ మాటలు కావని ప్రపంచం ఇప్పుడు గ్రహించింది" అని ఆయన చెప్పారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికకు పరిచయం చేశాం..

మొదటిపేజీ తరువాయి

యూనివర్సిటీని స్థాపిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ చొరవ మహిళల సాధికారతకు దారితీస్తుంది.. పిల్లలు క్రీడలను వృత్తిగా ఎంచుకునేలా ప్రోత్సహిస్తుందని కృష్ణారావు పేర్కొన్నారు.

మరోవైపు, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికకు పరిచయం చేయడం జరిగిందని మంత్రి జూపల్లి తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా చేశాం.. అద్భుతమైన పర్యాటక ప్రదేశాలను ప్రమోట్ చేయాలనే ఉద్దేశంతో మిస్ వరల్డ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కొత్త ప్రదేశాలను సందర్శించడం కేవలం విలాసం, విశ్రాంతి సాధనం కాదు.. మరో సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవడం అన్నారు. అలాగే, కొత్త వంటకాలను రుచి చూడటం, ఈ జ్ఞాపకాలను పదిలంగా గుర్తుంచుకోవడానికి పర్యాటకం దోహదపడుతుందని చెప్పారు. పర్యాటకం అనేది ప్రజల మధ్య బంధాలను నిర్మించే వంతెన లాంటిదని మంత్రి జూపల్లి తెలిపారు.

## ఆప్పుడు నలుగురూ.. ఇప్పుడు నలుగురే..

- హరీష్ రావు పార్టీ పెడతారనే ప్రచారం జరుగుతుంది..
- సయోధ్య కోసం హరీష్ రావు ఇంటికి కేటీఆర్ వెళ్లాడు..
- బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నలుగురూ.. ఇప్పుడు నలుగురే: ఆది శ్రీనివాస్

హైదరాబాద్ మే 17(ప్రజాక్షేత్రం):

ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉందని చీఫ్ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. అధికారుల కమిటీలు సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్నాయి.. ఉద్యోగుల ప్రమోషన్ ఇవ్వనప్పుడు.. డీఏలు ఇవ్వని పార్టీ గురించి ఇప్పుడు మాట్లాడుతున్నారు.. హరీష్‌రావు పార్టీ పెడతారు అని ప్రచారం జరుగుతుంది.. అందుకే బుజ్జగించడానికి కేటీఆర్ ఆయన ఇంటికి వెళ్లాడని ఆరోపించారు. అయితే, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నలుగురే.. ఇప్పుడు నలుగురే అని పేర్కొన్నారు. హరీష్ ఇంటికి కేటీఆర్ వెళ్లి పార్టీలో ఉండాలని బ్రతిమిలాడుకుంటున్నాడని ఆది శ్రీనివాస్ చెప్పుకొచ్చారు.

అయితే, హరీష్ రావును పక్కన పెట్టారు ఫోటో లేకుండా చేశారని ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. సయోధ్య కోసం బావ బామ్మర్దులు కలిసి ఉంటారు.. వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం మూసివేయం అన్నారు. దేవాలయ పూజలు కొనసాగుతాయి.. 150 కోట్ల రూపాయలు ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి.. శృంగేరి పీఠంకి అనుబంధంగా ఉంటుంది వేములవాడ ఆలయం.. శృంగేరి పీఠం అనుమతి లేకుండా ఇటుక కూడా తీయం అన్నారు. ఆలయాన్ని మూసేయ వద్దు.. దర్శనాలు కొనసాగాలని చెప్పారు.. ఆలయ విస్తరణ పనులు చేస్తున్నాం.. 30 గుంటలది.. నాలుగు ఎకరాలు విస్తరణ చేస్తున్నాం.. ఇంద్రుడు, సూర్యుడు, రాముడు, పంచ పాండవులు దర్శనం చేసుకున్న దేవాలయం.. శృంగేరి పీఠం చెప్పినట్టే చేస్తున్నామని ఆది శ్రీనివాస్ తెలిపారు.

# కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

- ఆర్థిక క్రమశిక్షణ మా ఆడబిడ్డల సొంతం
- వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నాం
- దేశానికి మహిళలు ఆదర్శం
- మీ రేవంతన్నగా ప్రోత్సాహం అందిస్తా..
- మహాలక్ష్మి పథకంతో లాభాల బాటలో ఆర్టీసీ - సీఎం రేవంత్ రెడ్డి
- వీ-హబ్ విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాం ప్రారంభం

హైదరాబాద్ మే 17(ప్రజాక్షేత్రం):

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశానికి మహిళలు ఆదర్శం.. మహిళా శక్తి దేశానికి అండ అని నిరూపించినా ఘనత కాంగ్రెస్ ది అని పేర్కొన్నారు. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ జేఆర్‌సీ కన్వెన్షన్‌లో వీ హబ్ విమెన్ యాక్సిలరేషన్ ప్రారంభోత్సవంలో సీఎం హాజరయ్యారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇండియా చైనా యుద్ధం జరిగినప్పుడు, 1971లో పాకిస్థాన్ తో యుద్ధం జరిగినప్పుడు ఇందిరమ్మ మహిళా శక్తిని ప్రపంచానికి చాటారన్నారు. దేశాన్ని గెలిపించిన శక్తి మహిళా శక్తి అన్నారు.

మహిళా శక్తిని కాంగ్రెస్ ఎప్పుడూ తక్కువ అంచనా వేయలేదని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తికి చేయూతనిచ్చే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మా ప్రభుత్వం పని చేస్తోందని మరోసారి పునరుద్ఘాటించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి మహిళలకు సోనియమ్మ నజరానా అందించామన్నారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ఆడబిడ్డలకు అప్పగించామన్నారు. విద్యార్థుల యునిఫాం కుట్టుపనిని మహిళా సంఘాలకు అప్పగించి వారికి భరోసా అందించామన్నారు. వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నామన్నారు. పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాలను చేసేందుకు మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. అదానీ, అంబానీలకు పరిమితమైన వ్యాపారాలను మహిళలు చేసేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. శిల్పారామంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు స్టాల్స్ ను కేటాయించామన్నారు.

మహిళల శక్తిని ప్రేరణగా తీసుకుని, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించేలా చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కోటి మంది మహిళలు కోటీశ్వరుల వ్వాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన మహిళా స్టాళ్లను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మహిళా శక్తిని ఎప్పుడూ గౌరవిస్తుందని, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. రూ.5,200 కోట్లను మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి ఇచ్చామని, ఆర్టీసీ కూడా ఇప్పుడు లాభాల బాటలో నడుస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

ఇందిరా గాంధీ మహిళా శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనతవహించిందన్నారు. మన రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలంటే, మహిళలు ఆర్థికంగా స్వావలంబులవ్వాలి. ఇందుకోసం ప్రభుత్వం ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి పథకాలు తీసుకొచ్చిందని ఆయన తెలిపారు. గ్యాస్ సిలిండర్లను రూ.500కే అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ బాధ్యతను మహిళలకు అప్పగించామని, మహిళా సంఘాలు, సొంత వ్యాపారాలు పెరిగేలా స్టార్టప్ మద్దతు ఇస్తున్నామని సీఎం రేవంత్ అన్నారు.

ఈ నెల 21న "ఇందిరా మహిళా స్టాళ్లను" మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శించనున్నట్లు సీఎం వెల్లడించారు. సెర్ప్ సభ్యుల సంఖ్యను కోటి మందికి పెంచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. "కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇచ్చినప్పుడు వారు దేశం విడిచి వెళ్తున్నారు. కానీ మహిళలకు ఇచ్చే రూపాయికి విలువ ఉంది.. వారు సమర్థంగా వినియోగించి వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తున్నారు," అని చెప్పారు.

ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పురోగతి సాధిస్తుందని మేం నమ్ముతున్నామని అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల సంఖ్యను కోటికి పెంచుకోవాలని కోరారు. మీ రేవంతన్నగా మీకు ప్రోత్సాహం అందిస్తానని భరోసా ఇచ్చారు. దేశంలో 16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టి దేశం విడిచి వెళ్లారు.. కానీ ఆడబిడ్డలకు అప్పు ఇస్తే.. ఒక్క రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తున్నారన్నారు. ఆర్థిక క్రమశిక్షణ మా ఆడబిడ్డల సొంతం అని స్పష్టం చేశారు. ఇప్పటికే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని మహిళలకు అప్పగించామని, మీరు సమర్థవంతంగా నిర్వహిస్తే అవసరమైతే మరో వెయ్యి మెగావాట్ల సోలార్విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్పత్తి చేసిన వాటినే రాష్ట్రానికి వచ్చే అతిథులకు బహుమతులుగా అందిస్తున్నామని పేర్కొన్నారు. మా ఆడబిడ్డలను ప్రోత్సహించడమే మా ప్రభుత్వ విధానం అన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న మహిళలను స్వయం సహాయక సంఘాలలో చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.



## గూఢచర్యం చేస్తోన్న యూట్యూబర్ అరెస్ట్..

- గూఢచర్యం కేసులో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్..
- పాకిస్తాన్ కోసం స్పైగా పనిచేస్తున్న జ్యోతి..
- పలుమార్లు పాకిస్తాన్ సందర్శన..
- యూట్యూబ్, ఇన్‌స్టాలో లక్షల్లో ఫాలోవర్స్..

నేషనల్ బ్యూరో మే 17(ప్రజాక్షేత్రం):

సోషల్ మీడియాలో లక్షల్లో ఫాలోవర్స్. మంచిగానే ఆదాయం వస్తూ ఉంటుంది. అయినా కూడా, హర్యానాకు చెందిన యూట్యూబర్ శత్రుదేశం పాకిస్తాన్ కోసం గూఢచర్యం చేస్తూ దొరికిపోయింది. ట్రావెల్ వ్లాగర్ జ్యోతి మల్హోత్రాతో పాటు ఆరుగురిని గూఢచర్యం చేస్తున్న కారణంగా ఈ రోజు అరెస్ట్ చేశారు. హర్యానా, పంజాబ్ ప్రాంతాల్లో ప్రముఖ యూట్యూబర్‌గా పేరు తెచ్చుకున్న జ్యోతి మల్హోత్రా ఈ వ్యవహారంలో అరెస్ట్ కావడం సంచలనంగా మారింది.

జ్యోతి మల్హోత్రాకు "ట్రావెల్ విత్ జో" అనే యూట్యూబ్ ఛానెల్ ఉంది. దీనికి 3,77,000 మంది ఫాలోవర్లు ఉన్నారు. ఆమె ఇన్‌స్టాగ్రామ్ ఖాతా, 'ట్రావెల్ విత్ జో'1' కు కూడా 1,32,000 మంది ఫాలోవర్లు ఉన్నారు. ఆమె తన డిస్క్రిప్షన్‌లో "నోమాడిక్ లియో గర్ల్. వాండరర్ హర్యాన్వి + పంజాబీ మోడ్రన్ గర్ల్ విత్ ఓల్డ్ ఐడియాస్" అని రాసుకుంది. ఈమె భారత్‌తో పాటు ఇండోనేషియా, చైనా వంటి వివిధ దేశాల్లో విస్తృతంగా పర్యటించింది.

అయితే, ఆమె పాకిస్తాన్ పర్యటన మాత్రం చాలా అనుమానాస్పదంగా ఉంది. ఈమె పాకిస్తాన్ అంతటా పర్యటించి అక్కడి వీడియోలను పోస్ట్ చేసింది. లాహోర్ అనార్కలి బజార్, పాకిస్తాన్‌లోని అతిపెద్ద హిందూ ఆలయం కటాస్ రాజ్‌ని సందర్శించిన వీడియోలు ఉన్నాయి. ఆమె ఇన్‌స్టా హ్యాండిల్‌లోని ఒక ఫోటోకి ఉర్దూలో "ఇష్క్ లాహోర్" అనే క్యాప్షన్ కూడా ఉంది. జ్యోతి మల్హోత్రా గత సంవత్సరం కాశ్మీర్‌లో సందర్శించింది. ఆమె తన తాజా వీడియోలో "పహల్గామ్ ఉగ్రదాడి" గురించి మాట్లాడింది. "పహల్గామ్ కాశ్మీర్‌పై నా అభిప్రాయం: మనం మళ్లీ కాశ్మీర్ సందర్శించాలా..?" అని వీడియో క్యాప్షన్ పెట్టింది. రెండు సార్లు పాకిస్తాన్ వెళ్లిన జ్యోతి, అక్కడి నిఘా అధికారులు, భద్రతా అధికారులతో సమావేశమైనట్లు అధికారుల ముందు ఒప్పుకుంది. పాక్ హైకమిషన్ అధికారితో పాటు పాక్‌లో పలువురితో నిత్యం టచ్‌లో ఉన్నట్లు చెప్పింది.

## జూన్ మొదటి వారంలో కేబినెట్ విస్తరణ..

- మంత్రివర్గ విస్తరణపై మహేశ్ కుమార్ గౌడ్ అభిప్రాయం
- కొండా సురేఖ వ్యాఖ్యలపై క్లారిటీ
- సోషల్ మీడియా ఫేక్ న్యూస్ చర్యలు : మహేశ్ గౌడ్

హైదరాబాద్ మే 17(ప్రజాక్షేత్రం):

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ అంశంపై టీపీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల నిజామాబాద్‌లో మంత్రివర్గ విస్తరణపై స్పందించిన ఆయన, ఈ నెల చివరిలో లేదా జూన్ మొదటి వారంలో కేబినెట్ విస్తరణ జరగవచ్చని అభిప్రాయపడ్డారు. వివిధ సమీకరణాల కారణంగా మంత్రివర్గ విస్తరణ ఆలస్యం అవుతున్నట్టు తెలిపారు. ఆసక్తి ఉన్నవారెంతైనా ఎక్కువగా ఉన్నప్పటికీ ఖాళీల సంఖ్య తక్కువగా ఉండటం వలన ఆలస్యం జరుగుతోందని అసహనం వ్యక్తం చేశారు. మంత్రివర్గ విస్తరణపై తుది నిర్ణయం ముఖ్యమంత్రి తీసుకోవాల్సినదని, వారి పార్టీ కేవలం సలహాలు, సూచనలు మాత్రమే ఇస్తున్నామని తెలిపారు. హైకమాండ్ ఇంకా ముఖ్యమంత్రి ఈ విషయంలో తుది నిర్ణయం తీసుకుంటారని, వీలైనంత త్వరగా విస్తరణ జరుగుతుందని ఆశ వ్యక్తం చేశారు.

అలాగే, మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందిస్తూ, ఆమె మాటలను తప్పుగా వక్రీకరించడం జరిగిందని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసే వారి పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఫేక్ న్యూస్ నిబంధనలను తెలంగాణలో కూడా అమలు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. టీపీసీసీ కార్యవర్గం ఈ నెల 26, 27 తేదీల్లో సమావేశమవ్వనున్నదని కూడా చెప్పారు. ఇంకా, తెలంగాణలో ముఖ్యమంత్రి మార్పు విషయంలో ప్రతిపక్షాల ప్రచారాలు తప్పుడు వార్త లేనని ఖండించారు. మహిళా కాంగ్రెస్ ఆందోళన విషయానికి వస్తే, అది సర్వసాధారణం అని, మహిళలకు కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రాధాన్యం ఇతర పార్టీలతో పోల్చలేనిదని అన్నారు.

## మా అందరికీ రథసారధి కేసీఆర్..

- పార్టీలో ఎవరి మధ్య విభేదాలు లేవు..
- మేమంతా కలిసికట్టుగా పార్టీ కోసం పని చేస్తున్నాం..
- పార్టీలో ఎవరి మధ్య ఎలాంటి విభేదాలు లేవు: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

హైదరాబాద్ మే 17(ప్రజాక్షేత్రం):

బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత కుమ్మూలాట కొనసాగుతుందని ప్రచారం జరుగుతుంది. ఈ వివాదంపై ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి ఎన్టీవీతో మాట్లాడుతూ.. మా పార్టీలో ఎవరి మధ్య ఎలాంటి విభేదాలు లేవు అని తేల్చి చెప్పారు. మేమంతా కలిసికట్టుగా పార్టీ కోసం పని చేస్తున్నాం అన్నారు. మా అందరికీ రథ సారధి కేసీఆర్.. ఆయన ఆదేశాలతో అందరం పని చేస్తున్నామని పేర్కొన్నారు. కావాలనే ప్రతిపక్షాలు మాపై అసత్య ప్రచారాలు చేస్తున్నాయి.. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ కేసీఆర్ అధికారంలోకి వస్తారనే భయంతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు.. గతంలో కూడా హరీష్ రావు ఇంటికి కేటీఆర్ అనేక సార్లు వెళ్ళాడు.. ఉండాల్సిన విభేదాలు అన్ని వారి పార్టీలోనే ఉన్నాయి.. రాష్ట్ర అధ్యక్షుని విషయంలో విభేదాలతోనే ఏడాది నుంచి పెండింగ్ లో ఉందని సుధీర్ రెడ్డి తెలిపారు.

అయితే, హైదరాబాద్ నగరం మీద ముఖ్యమంత్రి పగ బట్టాడు అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలో ప్రజల్ని భయ భ్రాంతులకు గురి చేస్తున్నాడు.. మెట్రో ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారు.. మెట్రో ఛార్జీల పెంపుపై ప్రభుత్వం పునరాలోచించాలని సూచించారు. ఇప్పటికే హైదరాబాద్ తిరోగమన దశలో ఉంది.. ప్రజా రవాణా కోసం చాలా చోట్ల ప్రభుత్వాలు సబ్సిడీలు ఇస్తాయి.. అలాగే, రియల్ ఎస్టేట్ బాగా పడిపోయింది.. రిజిస్ట్రేషన్లు తగ్గిపోయాయి.. హైడ్రా ఉద్దేశ్యం మంచిదైన ఆచరణలో మాత్రం విఫలం అయింది అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## కాంట్రాక్టర్లు ముందుకు వస్తలేరు

- ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధిపై మంత్రి సీతక్క సమీక్ష..
- అటవీ, అభయారణ్య చట్టాలకు లోబడి పనులు పూర్తి చేయాలి..
- ప్రభుత్వం నిధులు విడుదల చేసిన కాంట్రాక్టర్లు ముందుకు వస్తలేరు: మంత్రి సీతక్క

హైదరాబాద్ మే 17(ప్రజాక్షేత్రం):



తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ములుగు నియోజకవర్గానికి సంబంధించి ఏజెన్సీ ప్రాంతాల్లో నూతన రోడ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణం, పెండింగ్ పనుల పురోగతిపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్ లో పీసీసీఎఫ్ డాక్టర్ జి సువర్ణ, ములుగు, మహబూబాబాద్ డీఎఫ్ఓలు, ఐటీడీఏ ఇంజనీర్లు, అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. అటవీ చట్టాలు, అభయారణ్య చట్టాలకు లోబడి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేసింది. ఏజెన్సీ ప్రాంతాల్లో గుడులు, బడులు, ఆస్పత్రులు, కనీస మౌలిక సదుపాయాల కల్పనకు ROFR చట్టం అడ్డు కాదని గుర్తు చేశారు. ఇక, అందుకే అటవీ, అభయారణ్య చట్టాలను సమన్వయం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం లేకుండా చూసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేసింది.

అయితే, ఏజెన్సీ ఏరియాల్లో దేవాదుల వంటి ప్రాజెక్టులు నిర్మించినప్పుడు, తరతరాలుగా అడవుల్లో నివసిస్తున్న ప్రజల అవసరం మేరకు రోడ్లు నిర్మించడంలో అభ్యంతరాలు ఎందుకని అటవీ శాఖ అధికారులను మంత్రి సీతక్క ప్రశ్నించింది. దుబ్బగూడం, కొండపర్తి లాంటి గ్రామాలకు రహదారులు లేకపోవడంతో కనీసం అంబులెన్స్ వెళ్లే పరిస్థితి కూడా లేదని చెప్పుకొచ్చారు. అందుకే నిబంధనల పేరుతో ప్రజలను ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా.. పనులు చేపట్టేందుకు కాంట్రాక్టులు ముందుకు రావడం లేదనీ గుర్తు చేశారు. అటవీ శాఖ అధికారులు, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, ఐటిడిఏ అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకొని కనీస రహదారి సదుపాయాలు కల్పించాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

ఇక, మంత్రి సీతక్క ఆదేశాలతో కనీస రహదారుల నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు కల్పించబోమని అటవీ శాఖ అధికారులు చెప్పుకొచ్చారు. అటవీ, అభయారణ్య చట్టాలు నిబంధనలకు అనుగుణంగా రోడ్లు, కల్వర్టులు, లోకాజ్ వేల నిర్మాణానికి ప్రత్యామ్నాయ మార్గం చూస్తామని పీసీసీఎఫ్, అటవీ శాఖ అధికారులు, డీఎఫ్ఓలు హామీ ఇచ్చారు. తారు, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి అటవీ, అభయారణ్య చట్టాలు అంగీకరించని పక్షంలో దృఢంగా పటిష్టంగా ఉండేలా గ్రావెల్, మట్టి రోడ్ల నిర్మాణాలను చేపడతామని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు తెలిపారు. ములుగు నియోజకవర్గ ఏజెన్సీలో పెండింగ్ పనుల జాబితాను అటవీ శాఖ అధికారులకు అందించి.. ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ విభాగంతో సమావేశం చేసుకొని పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశాలు ఇచ్చారు.

## మెట్రో టికెట్ రేట్స్ పెంపు.. ధరలు తగ్గించాలని బీఆర్ఎస్ డిమాండ్

- పెంచిన మెట్రో టికెట్ ధరలు తగ్గించాలని బీఆర్ఎస్ డిమాండ్..
- ధరలు పెరుగుదలతో పేద, మధ్య తరగతి ప్రజలపై భారం పడుతుంది..
- మెట్రోను నడపడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదుద: బీఆర్ఎస్

హైదరాబాద్ మే 17(ప్రజాక్షేత్రం):

హైదరాబాద్ మెట్రో టికెట్ ధరల పెంపును తక్షణం వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి హైదరాబాద్ నగర బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు బహిరంగ లేఖ రాశారు. పేద, మధ్య తరగతి ప్రజలపై భారీ భారం మోపుతున్న టికెట్ ధరల పెంచారు.. ధరల పెంపుతో ఒక ప్రయాణికుడికి నెలవారీ ఖర్చు రూ.500600 పెరుగుతుంది పేర్కొన్నారు. ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు, కార్మికులపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది.. మెట్రో ధరల పెంపు వల్ల మెట్రో రైలు వినియోగం తగ్గి, ఇతర వాహనాల వలన ట్రాఫిక్, కాలుష్య సమస్యలు మరింత తీవ్రతరం అయ్యే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెల్లడించారు.

అయితే, ప్రజల అవసరాల కంటే ప్రైవేట్ లాభాలకే ప్రాధాన్యత ఇస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై హైదరాబాద్ నగర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. బెంగళూరులో ఇదే తరహాలో పెంచిన కాంగ్రెస్ ప్రజా వ్యతిరేకతను మూటకట్టుకుంది అని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో కూడా మెట్రో చార్జీల పెంపు పైన ప్రజా వ్యతిరేకత రావడం ఖాయం అని తెలిపారు. మెట్రో విస్తరణపై ప్రకటనలకు పరిమితమైన తెలంగాణ ప్రభుత్వానికి... ఉన్న మెట్రోను నడపడం చేతకావడం అని విమర్శలు గుప్పించారు.



# 40 బెడ్ లతో నూతన వార్డు ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

- కేజీహెచ్ లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న వంశీకృష్ణ
- పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే
- బీట్ ద హీట్ క్యాంపెయిన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే
- క్యాజువాలిటీ విభాగంలో సెంట్రల్ కండిషన్ సిస్టంను ప్రారంభించిన ఎమ్మెల్యే

**విశాఖపట్నం,మే 17(ప్రజాక్షేత్రం ):** ఉత్తరాంధ్ర ప్రజల ఆరోగ్య ప్రధాయని కేజీహెచ్ ప్రక్షాళన అభివృద్ధిలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తనదైన శైలిలో ముద్ర వేస్తున్నారు.నిరంతరం రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధతో చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా శనివారం కేజీహెచ్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఆయన శ్రీకారం చుట్టారు.40 బెడ్ లతో కూడినటు వంటి క్యాజువాలిటీ డిపార్ట్మెంట్లో సెంట్రలైజ్డ్ ఎయిర్ కండిషన్ సిస్టం లో ప్రారంభించి రోగులకు అందుబాటులోకి తీసుకొచ్చారు.అలాగే కమాండ్ కంట్రోల్ సిస్టంకు అనుసంధానిస్తూ పబ్లిక్ అడ్రసింగ్ సిస్టంను ప్రారంభించారు.అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా స్థానిక ఉద్యోగులు ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేయించి,అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కేజీహెచ్ లో ఎన్నడూ లేని విధంగా అత్యాధునిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా, ఇటు ప్రభుత్వంతో అటు సి ఎస్ ఆర్ నిధులతో కేజీహెచ్ మరింత అద్భుతంగా తీర్చిదిద్దటమే తన లక్ష్యం అని చెప్పారు.రానున్న రోజులలో



మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు ప్రణాళిక రూపొందించామని తెలియజేశారు.సూపర్డెంట్ శివానంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంధ్యారాణి,డిప్యూటీ సూపర్డెంట్లు,సి ఎస్ ఆర్ ఎమ్ ఓ లు,అడ్మినిస్ట్రేటర్లు,ఆర్ ఎమ్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే వడ్లు కొనుగోలు చేయాలి

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి**



**వలిగొండ,మే 17(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని వెంటనే కనుగోలు చేయాలని అన్నారు.పలు గ్రామాలలో పలువురు రైతులు ఇప్పటికే ధాన్యం కోసిన తేమశాతం ఎక్కువ ఉందని తరుగు కారణంతో ప్రభుత్వం చేపట్టిన కనుగోళ్లు వెంటనే జరగలేదు. ధాన్యాన్ని సాయంత్రం కుప్పలు వేయడం ఉదయం ఆరబెట్టడం రైతులకు ఇబ్బందిగా మారింది అని అన్నారు.మండలంలో పలుచోట్ల రాశుల కిందికి వర్షపు నీరు చేరి ధాన్యము తడిసి ముద్దయితుంది దీన్ని తిరిగి ఆరబెట్టెందుకు రైతులు ఇబ్బందులు కు గురి అవుతున్నారు అని అన్నారు. గత పది రోజులుగా మండలంలో పలు గ్రామాలలో గాలి దుమారాలు తో కూడిన వర్షాలు పడుతున్నాయి. శుక్రవారం రోజున భారీ వర్షం పడింది కుప్పలు పోసిన ధాన్యం ఈదురు గాలులకు కొట్టుకుపోతున్నాయని అన్నారు. మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో ప్రభుత్వం వెంటనే స్పందించి వడ్లను కొని రైతులకు మేలు చేయాలని వెంక రెడ్డి అన్నారు.



## విమ్స్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

**రోగులకు మజ్జిగ, ఓ ఆర్ ఎస్ పంపిణీ**

**విశాఖపట్నం,మే 17(ప్రజాక్షేత్రం):** విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు శనివారం రోగులకు మజ్జిగ ఓఆర్ఎస్ ప్యాకెట్లను డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు పంపిణీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాన్ని విమ్స్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల థీమ్ అయిన బీట్ ద హీట్ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రికి వచ్చిన రోగులకు వేసవి వేడి నుంచి ఎలా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అనే దానిపై అవగాహన కల్పించారు.శరీరం డిహైడ్రేషన్ కాకుండా ఓఆర్ఎస్,మజ్జిగ వంటి పానీయాలను సేవిస్తుండాలని సూచించారు. శరీరానికి చల్లదనాన్ని కలిగించే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు,సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.




## ఆలూర్ లో రైతులకు జీలుగు విత్తనాల పంపిణీ

**రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించిన అధికారులు**

**నిజామాబాద్,మే:17(ప్రజాక్షేత్రం):** ఆలూర్ పట్టణ కేంద్రంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచేందుకు,జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఆలూర్ ప్రాథమిక వ్యవసాయ సంఘం లో నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రాంబాబు, తంబురి శ్రీనివాస్ మాట్లాడుతూ జీలుగు విత్తనాలు నేల సారాన్ని మెరుగుపరచడమే కాకుండా,జల ఉత్పాదకతను పెంపొందిస్తాయి అని. ఇవి ప్రకృతి వ్యవసాయానికి సహాయకంగా ఉంటాయి" అని అన్నారు.ఈ సందర్భంగా విత్తనాలతో పాటు,వాటిని నాటి సంరక్షించే పద్ధతులపై వివరంగా రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ తంబూరి శ్రీనివాస్,డైరెక్టర్స్ కళ్లెం సాయి రెడ్డి, బార్ల సంతు,రైతులు ముక్కెర విజయ్,పెండ భాస్కర్,నడికుడ గంగారెడ్డి,నాడీశరం మల్లయ్య, ఏఐ ఓ వసుధం,సిఈఓ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి: అరుణ్ కుమార్ జైన్!

**వరంగల్ జిల్లా,మే 17(ప్రజాక్షేత్రం):**

అమృత్ భారత్ పథకంలో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ లో చేపడుతున్న ఆధునికరణ పనుల్లో వేగవంతం పెంచాలని దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్, అధికారులను ఆదేశించారు. వరంగల్ చేరుకున్న ఆయన అధికారులతో సమావేశమై అభివృద్ధి పనులను జీఎం పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈనెల 22న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా రైల్వే స్టేషన్ ప్రారంభించనున్న నేపథ్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో మాట్లాడి అందుకు తగ్గ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వరంగల్ రైల్వే స్టేషన్ ను నూతన హంగులతో పునరుద్ధరించారు.ఎయిర్ పోర్టును తలపించే విధంగా వసతులు కల్పించారు. లిఫ్టులు ఎస్కలేటర్లు, ర్యాంపులు విశాలమైన ఫోటో బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు.కాకతీయుల కళా వైభ వాన్ని ప్రతిబించే విధంగా నిర్మాణ శైలిని పూర్తి చేశారు. అత్యంత ఆధునికమైన వసతులతో ప్రయాణికులకు సేవలు అందించేందుకు వరంగల్ రైల్వే స్టేషన్ ముస్తాబైంది.అమృత్ భారత్ స్టేషన్స్ స్కీం కింద కేంద్ర ప్రభుత్వం రూ.25కోట్ల నిధులతో భవనాన్ని ఆధునీకరించారు.



## వెలువర్తి రైతుల ఆందోళన

**భారీగా ట్రాఫిక్ జామ్**

**వలిగొండ,మే 17(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి రైతులు,రాజీవ్ గాంధీ విగ్రహము సర్కిల్ వద్ద రోడ్డు పైన బైఠాయించి ధర్నా చేశారు.మండలంలోని అన్ని గ్రామాల వడ్లు కొంటున్నారని మా గ్రామం వడ్లు కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు వడ్లు కరాబైపోతున్నాయని రైతులు అన్నారు.వెంటనే అధికారులు స్పందించి మా వెలువర్తి గ్రామము వడ్లు కొనుగోలు చేయాలని రైతులు కోరారు. రైతుల ధర్నాతో ట్రాఫిక్ జామ్ కావడంతో, ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అధికారులతో మాట్లాడి వడ్లు కొనేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.



## ప్రత్తిపాడు గ్రామంలో వైయస్సార్ సిపి నాయకులు మురళిరాజు పర్యటన

**ప్రత్తిపాడు,మే 17(ప్రజాక్షేత్రం):** ప్రత్తిపాడు మండల పరిధిలోని ప్రత్తిపాడు గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ రెడ్నం మురళి తండ్రి గోవిందరావు ఇటీవల స్వర్గస్తులయ్యారు.వారి కుటుంబాని పలకరించి ధైర్యం గా లో ఉండాలని వైయస్సార్ సిపి నాయకులు మురళి రాజు సూచించారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేయి కోరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు,జువ్వల దొరబాబు,దొడ్డిపట్ల కృష్ణ, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న ఏపీ హోంమంత్రి అనిత!

**విశాఖపట్నం,మే 17(ప్రజాక్షేత్రం):**



ఏపీ హోం మంత్రి అనిత మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు.విశాఖలో ఎయిర్ పోర్టుకు వెళుతుం డగా తాడిచెట్లపాలెం జంక్షన్ దగ్గర రోడ్డు ప్రమాదంలో గాయపడి అచేతనంగా పడిపోయిన ఒక యువకుడిని గమనించారు. వెంటనే తన కాన్వాయ్ ని ఆపించి,ఆమె స్వయంగా సహాయక చర్యలు చేపట్టారు. మెరుగైన వైద్యం కోసం వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని పోలీసులను ఆదేశించారు.ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ ఓ వృద్ధురాలికి ధైర్యం చెప్పారు. ఈ ఘటన విశాఖ జిల్లాలో చోటు చేసుకుంది.

## తనపై జరిగిన దాడి గురించి ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజుకు వివరించిన తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



**విశాఖపట్నం,మే 17(ప్రజాక్షేత్రం):** తన పైన సోమవారం మధ్యాహ్నం జరిగిన దాడి గురించి బిజెపి ఫ్లోర్ లీడర్ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజుకు శనివారం మధ్యాహ్నం తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వివరించారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రజలందరి కోసమా... ఆ పార్టీ లోని కొందరు ముఖ్య నేతల కోశం మాత్రమేనా అన్న సందేహం ప్రజల్లో పెరుగుతోంది.గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో కేవలం కొందరు ఎమ్మెల్యేల స్వార్థంతో చేసిన దుష్ట ఆలోచన ఫలితంగా అప్పట్లో జీవీఎంసీ ఎన్నికలే లేకుండా పోయి తర్వాత జరిగిన ఎన్నికల్లో టీడీపీ పత్తా లేకుండా పోవడం చూసాం.మళ్ళీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ఇదే టీడీపీ మళ్ళీ గతాన్ని మించిన ఘోర తప్పులు చేస్తూ వంకర దుష్ట ఎమ్మెల్యే దుర్మార్గానికి దన్నుగా నిలబడి ఇదే ఎమ్మెల్యేల దుర్మార్గానికి అండగా నిలిచి మళ్ళీ ప్రజాగ్రహానికి గురి కాబోతుందా అంటే విశాఖలో పార్టీకి ప్రాణం పెట్టే వారి ప్రాణాలు తీసేందుకు సిద్ధం కావడం చూస్తే నిజం అనిపిస్తోంది. పాత సీఎం జగన్ హయంలో డా.సుధాకర్ మాస్కులు అడిగారని ప్రాణం తీశారని చెడ్డోడన్న జగన్ కి ధీటుగా నాలోని ఒరిజినల్ తత్వం అంతకంటే ఎక్కువే అని తన దుర్మార్గం పై పిర్యాదు చేసిన బి.వి.రామ్ పై వందల మందితో భౌతిక దాడి చేయించి ప్రాణాలు తీయబోయిన గాజువాక ఎమ్మెల్యే,రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు ను వెనకేసుకొస్తూ చేసిన తప్పు సరిదిద్దని ప్రభుత్వ తీరు డా.సుధాకర్ లాగే బి.వి.రామ్ ను అంతం చేసే కుతంత్రం విశాఖ ప్రజలను విస్మయానికి గురి చేస్తోంది.చంద్రబాబు నాయుడు కు ప్రాణం పెట్టే బి.వి. రామ్ పై జరిగిన మౌఖిక దాడి ప్రాణం తీసే దౌర్జన్యం పోలీస్ కమిషనర్ కు నేరుగా పిర్యాదు చేసినా గాజువాక పోలీసు లు ఇంతవరకూ కనీసం పోలీస్ కేసు నమోదు చేయకుండా కూడా చేసి పల్లా శ్రీనివాస రావు దుర్మార్గపు దౌర్జన్యకాండ ఎండగట్టి ప్రజాపక్షాన నిలిచిన బి.వి.రామ్ టీడీపీ పై ఉన్న అభిమానం కు పల్లా శ్రీనివాస రావు తన హోదా తో చేటు చేసి చేస్తున్న దుష్ట చర్యలను బయట పెట్టి పార్టీ ఇమేజ్ కాపాడే ప్రయత్నం చేసిన బి.వి.రామ్ ను ఫ్యాక్షన్ విధానంతో మట్టుబెట్టి అణచివేసే దుష్ట చర్యతో పార్టీ కంటకుడిగా మారిన పల్లా శ్రీనివాస రావు కు దన్నుగా నిలబడి చంద్రబాబు కు ప్రాణం పెట్టే బి.వి.రామ్ ప్రాణం తీసేసేందుకు జరిపించిన దాడిని చంద్రబాబు,లోకేష్ బాబులు ఉపేక్షించడం పట్ల విశాఖ వాసుల్లో అనుమానాలు పెంచుతోంది. నేరుగా పిర్యాదు తీసుకున్న పోలీస్ కమిషనర్ వాస్తవాన్ని బయట పెట్టి, పల్లా శ్రీనివాస రావు పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన,ప్రెస్ మీట్ పెట్టి నిజం బయట పెట్టాల్సిన బాధ్యతను పోలీస్ కమిషనర్ డా.శంఖ బాగ్చి నిరూపించు కోవాల్సిన పరిస్థితి ఆయనపై ఉందని విశాఖ పౌరులు ఆశిస్తున్నారు.చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబులు దుర్మార్గం చేస్తున్న పల్లా శ్రీనివాస రావు పై ఎఫ్ఐఆర్ నమోదు చేయించి, శిక్షించాలని,పల్లా శ్రీనివాసరావు పదవులు నుండి తప్పించి ఇంకెవ్వరూ ఇంకెలాంటి తప్పులూ చేయకుండా హెచ్చరిక చేసి బి.వి.రామ్ వంటి చంద్రబాబును ప్రాణాసమానంగా ప్రాణం పెట్టే వ్యక్తికే ప్రాణహాని చేసిన పల్లా శ్రీనివాస రావు ను ఉపేక్షిస్తే పార్టీ ప్రేమికులు,చంద్రబాబు, లోకేష్ బాబుల ఆత్మలుగా మెలిగే బి.వి.రామ్ వంటి వారు పల్లా శ్రీనివాస రావు వంటి వారికి బలైపోవాల్సిందేనా, విగత జీవులై బలైపోవాల్సిందేనా అని నగర వాసులు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు.అనంతరం ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు స్పందిస్తూ ఇది ముమ్మాటికీ తప్పే ప్రజాస్వామ్యంలో ఎవరైనా ప్రశ్నించే హక్కు ఉంది కానీ ఇలా దాడి చేయడం ఇది మంచి సంస్కృతి కాదని చెప్పి ఆయన విచారణ వ్యక్తం చేశారు.

## మహిళా సంఘాలకు మరిన్ని లోన్లు

**స్పష్టం చేసిన నూతన మేనేజర్ బాలాజి**

**నర్సంపేట,మే 17(ప్రజాక్షేత్రం):** నర్సంపేట యూనియన్ బ్యాంక్ పరిధిలో ఉన్న మహిళా సంఘాలకు సులభతరంగా మరిన్ని లోన్లు ఇవ్వనున్నట్లు బ్యాంక్ నూతన మేనేజర్ బాలాజీ తెలిపారు. నర్సంపేట పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మహిళా సంఘాల సీ.ఏ లతో సమావేశం ఏర్పాటు చేశారు. సకాలంలో రుణాలు చెల్లించిన వారికి ఎన్ని సార్లైనా లోన్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ బాలాజీ,ఫీల్డ్ ఆఫీసర్ సుశాంత్,వహిదా, మున్సిపాలిటీ కమిషనర్ భాస్కర్ సహా మహిళా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో త్రివిధ దళాలకు కృతజ్ఞతగా తిరంగా ర్యాలీ

**ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం కావడంతో భారీ ర్యాలీ**




**ఏలేశ్వరం,మే 17 (ప్రజాక్షేత్రం ):** పహెల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైనిక బలగాలు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ భారతదేశం సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కూటమి ప్రభుత్వం ఆదేశాలతో ఏలేశ్వరం పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో తిరంగా శాంతియుత ర్యాలీ చేపట్టారు. ఎమ్మెల్యే సత్యప్రభ కూటమి శ్రేణులతో పట్టణంలో మండల పరిషత్ కార్యాలయం నుండి బాలాజీ చౌక్ సెంటర్ వరకు దేశభక్తి నినాదాలతో శాంతియుత ర్యాలీ చేపట్టారు.భారత్ ఆర్మీ పాకిస్తాన్ తీవ్రవాదుల పై జరిపిన దాడిలో అమరులైన సైనికుల మృతికి పార్టీ శ్రేణులతో కలిసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ సైనికులు గుమ్ములూరు యతేంద్ర,కె సుబ్బారావులని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ కశ్మీర్లో అమాయకులను బలితీసుకున్న పాకిస్తాన్ ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పిన ప్రధాని మోదీ,ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన త్రివిధ దళాలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.శత్రుదేశంపై ప్రాణాలు లెక్కచేయకుండా పోరాడిన వీర జవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు.తీవ్రవాదుల పట్ల భారత ప్రభుత్వం చేపట్టిన సైనిక చర్యపై హర్షం వ్యక్తం చేశారు.ఆపరేషన్ సింధూర్ పేరుతో జరిగిన ఈ యుద్ధంలో భారత్ సాధించిన అతిపెద్ద విజయంగా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,కూటమి నాయకులు సింగిలిదేవి సత్తిరాజు,మేడిశెట్టి బాబీ ,బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి,వెన్నా శివ,పర్వత సురేష్,బద్ది రామారావు వివిధ స్వచ్ఛంద సంఘాల నాయకులు,భారీ సంఖ్యలో మహిళలు,పట్టణ పౌరులు,నియోజకవర్గ కూటమి నాయకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.



## అర్హులైన వారికి ఇల్లు కేటాయించాలని నిరసన

**నిజామాబాద్,మే 17(ప్రజాక్షేత్రం):** ఆర్మూర్ మండల పరిధిలోని ఫతేపూర్ గ్రామంలో అర్హులైన వారికి ఇల్లు రాలేదని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఇందిరమ్మ ఇండ్లు మొదటి జాబితా విడుదల అయిన క్రమం లో కొంత మంది లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం జరిగింది.కానీ అర్హులైన పేదలకు ఇంకా ఇండ్లు కేటాయించ బడలేదు కావున మళ్ళీ సమీక్షించి అర్హులైన పేదలకు ఇండ్లని కేటాయించాలి దాని కోసం ఇందిరమ్మ ఇండ్ల అసలైన నిరుపేదలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మైలారం రాము, ప్రకాష్,కోమటి, తిరుపతి,చాకిర్యాల గంగాధర్,దేవాల కుమార్,ప్రసాద్,ఇందిరమ్మ ఇండ్ల ఆశావహులు, నిరు పేదలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ కు వినతి పత్రం అందించిన ఏసిఎఫ్ సభ్యులు

**రాజేంద్రనగర్,మే 17 (ప్రజాక్షేత్రం):** వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో బీజేఎంసీ పరిధిలోని ప్రజలకు అనారోగ్య బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తగా నీటి కాలువలు,నాళాలు,మురికి నీటి కాలువలు శుభ్ర పరచడం, పూడిక తీయడం వంటి అంశాలపై చొరవ చూపాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్రకు ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బిజెయంసి సభ్యులు కలసి శనివారం ఓ వినతి పత్రాన్ని అందజేశారు. అక్కడక్కడ పేరుకుపోయిన చెత్త,బురద,అడ్డంకులు కారణమవుతున్న నేపథ్యంలో దీనివల్ల నీటి ప్రవాహం ఎక్కువై రోడ్లపై డ్రైనేజీ ఉప్పొంగి దుర్వాసన వెదజల్లుతుంది. దోమల వృద్ధికి దారితీస్తోందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా ప్రత్యేక చర్యలను తీసుకోవాలని వారు కోరారు. దీనికి కమిషనర్ శరత్ చంద్ర స్పందిస్తూ త్వరలో పూడిక తీత పనులను వెంటనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ సి ఎఫ్ సభ్యులు వినయ్ రెడ్డి, నదీమ్,నరేందర్ బాబు,హరీష్ గౌడ్,నవీన్,మహేందర్ రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## విశాఖపట్నం పార్టీ కార్యాలయంలో సమావేశమైన వైఎస్ఆర్సిపి నాయకులు.

**విశాఖపట్నం,మే 17(ప్రజాక్షేత్రం):** విశాఖపట్నం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె.రాజు ఆధ్వర్యంలో పార్టీ పార్లమెంట్ పరిశీలకులు,మాజీ శాసన సభ్యులు కదిరి బాబు రావు తో పార్టీ నిర్మాణం గూర్చి సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్ససత్యనారాయణ,రాజ్యసభ సభ్యులు గొల్ల బాబు రావు,విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్,వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు భీమిలి నియోజవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను),ఎమ్మెల్సీ డా.కుంభారవిబాబు,మాజీఎమ్మెల్యేలు,సమన్వయ కర్తలు,కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,రాష్ట్ర పార్టీ కార్యవర్గం సభ్యులు నగర జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు,రాష్ట్ర అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు,వార్డు అధ్యక్షులు,మహిళా విభాగం నాయకులు,ఇతర ప్రజా ప్రతినిధులు తో కలసి పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి పాల్గొన్నారు.



## నిరుపేద ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సాయం అందజేత.

**పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్.**

**జూలపల్లి,మే 17(ప్రజాక్షేత్రం):** నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల వివాహాలకు పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ప్రీతి సింగ్ దంపతులు ఆర్థిక సాయాన్ని అందజేశారు.శనివారం దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా రఘువీర్ సింగ్ మండలంలోని పెద్దాపూర్ గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన పుల్లకోల్ల రాజేశంమల్లమ్మ కూతురు సంధ్య వివాహానికి,వివాహ ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు మరియు అబ్బాపూర్ గ్రామంలోని పేదింటి కుటుంబానికి చెందిన పసునూటి రాజయ్య మల్లేశ్వరి కూతురు విద్యారాణి వివాహానికి,వివాహ ఖర్చుల కోసం నేనున్నా స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ, కుల,మత,వర్గ,రాజకీయాలకు అతీతంగా ప్రతీ నిరుపేద కుటుంబంలో ఒక కుటుంబ సభ్యుడిగా రఘువీర్ సింగ్ తనకు తోచిన సహాయం అందిస్తూ ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. అనంతరం రఘువీర్ సింగ్ ప్రీతి సింగ్ దంపతులను శాలువాతో సన్మానించి,వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఈర్ల మల్లేశం, పసునూటి శ్రీనివాస్,దండె వెంకటేశ్వర్లు,గాండ్ల చంద్రయ్య, పెద్దిరెడ్డి కిష్టారెడ్డి,కొమ్మ రాజేశం,నిట్టు కొంరయ్య, గోస్కుల రాజేంద్ర ప్రసాద్, చొప్పరి మహేశ్,పసునూటి చందు,జంగిలి లచ్చయ్య, పూరెల్ల గంగయ్య, తొగరు శ్రీనివాస్,కల్లెపల్లి లింగయ్య, సంకెండ్ల లక్ష్మణ్,పల్లె సురేష్ గౌడ్,కంకణాల వెంకటేష్, గుండు సాగర్ గౌడ్, మహేందర్,కల్లెపల్లి ఎల్లయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మురికి వాడల మారిన ఫత్తేపూర్ ఎస్సీ వాడ


- కొత్త పని కోసం పాత మురికి నీరు పోయే దారి మూసివేత
- కనిపించని ఏ ఈ, ఇంజనీర్ల పర్యవేక్షణ
- సీసీ రోడ్లపై మురికి నీరు నిలువ



**శంకర్ పల్లి మే 17(ప్రజాక్షేత్రం):** శంకర్ పల్లి మున్సిపల్ లోని 8వ వార్డ్ ఫత్తేపూర్ నందు నూతనంగా చేపట్టిన ఓపెన్ డ్రైనేజ్ కాలువ వలన పాత అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ యొక్క మురికి నీరు పోయే దారిని మూసివేత దానిపై కొత్తగా నిర్మించిన ఓపెన్ డ్రైనేజ్ వ్యవస్థ వలన మురికి నీరు ఎక్కడ పోకుండా అండర్ డ్రైనేజ్ మాన్యువల్ లో నుండి మురికి నీరు బయటికి రావడం వలన అక్కడ కొత్తగా నిర్మించిన ఓపెన్ డ్రైనేజ్ కాలువ గోడలకు ఆనుకొని, సీసీ రోడ్లపై నీరు మొత్తం నిలువ ఉండడం వలన ఇండ్లకు పోవడానికి దారి లేక, ఇంట్లోకి వెళ్లడం నరకంగా మారింది. ఇక్కడ కొత్తగా నిర్మించిన ఓపెన్ డ్రైనేజీ వ్యవస్థకి ఇరువైపులా మట్టి కూడా పోయలేక విడిచి పెట్టడం ద్వారా కొన్ని మురికి పాములు వచ్చి చేరుతున్నాయి, దీని వల్లన ఇంట్లోకి వెళ్లే పరిస్థితి లేదు దారి లేక గత ఐదు రోజుల క్రితం రాత్రి సమయంలో సుదర్శన్ విద్యార్థి ఇంట్లోకి వెళ్ళేటప్పుడు చూసుకోకుండా మురికిపామును తొక్కి మూడు రోజులు సంగారెడ్డి గవర్నమెంట్ హాస్పిటల్ ఉండి వచ్చినాడు, ఇంట్లోనే గోడలకు నీటి పదను రావడం వలన మురికి నీరు ఇంట్లోకి, రావడం గోడలకు, సీసీ రోడ్డుపై నాచుపట్టడం, మిషన్ భగీరత, నీరు కూడా లీకేజ్ అవడం ఆ నీరు ఎక్కడ పోవడానికి దారి లేక అక్కడనే నిల్వ ఉండడం వల్లన మురికి నీరుకి మిషన్ భగీరథ తోడవడం తో మీరు ఎటు వెళ్లడం లేదు ఆ పైపులైన్ యొక్క లీకేజ్ ని మూసిన ఈ పరిస్థితి తగ్గేది కానీ ఇక్కడ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు కాంట్రాక్టర్ల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేస్తే బావుంటుందని ఇక్కడ ప్రజలు అంటున్నారు.

### ముందుగానే హెచ్చరించిన పట్టించుకోని కాంట్రాక్టర్, మున్సిపల్ అధికారులు

శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపురం వార్డులో గల నూతనంగా చేపట్టిన ఓపెన్ డ్రైనేజ్ వ్యవస్థ వలన కలిగిన నష్టాల గురించి ముందుగానే హెచ్చరించిన కాంట్రాక్టర్, మున్సిపల్ అధికారులు నిర్లక్ష్య వలన ఇలా జరిగిందని అన్నారు సొప్పగల్ల సంజీవ కాలనీ వాసులు






## గర్రెపల్లిలో ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవం

**సుల్తానాబాద్,మే 17(ప్రజాక్షేత్రం):** సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ రక్తపోటు దినోత్సవ వేడుకలను నిర్వహించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు గర్రపల్లి పీహెచ్ సి వైద్యులతోపాటు సిబ్బంది, గ్రామస్తులతో కలిసి గ్రామ పురవీధుల గుండా శనివారం ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య సూత్రాలను ప్రజలకు వివరించారు.అధిక రక్తపోటు నివారణకు ఆహార అలవాట్లలో తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు.ఉప్పు తగ్గించుకోవడంతో పాటు వ్యాయామం,యోగా మొదలగు వాటిపై ప్రజలు దృష్టి పెంచుకోవాలని అవగాహన కల్పించారు. ప్రస్తుతం సమాజంలో ఎక్కువమంది పని ఒత్తిడి వల్ల అధిక రక్తపోటుకు గురవుతున్నారని పేర్కొన్నారు. అధిక బీపీ వల్ల పక్షవాతం వచ్చే అవకాశం ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో గర్రెపల్లి పీహెచ్ సి సూపర్వైజర్లు,ఏఎన్ఎంలు, సిబ్బంది,ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## విశాఖ నగర మేయర్ పీల శ్రీ నివాసరావుని ఘనంగా సన్మానించిన సిటీ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్రికా ప్రతినిధులు

**విశాఖపట్నం,మే 17(ప్రజాక్షేత్రం):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నూతనంగా ఎన్నికైనటువంటి నగర మేయర్ పీల శ్రీనివాసరావు గతంలో ఆయన జీవీఎంసీ 98వ వార్డు కార్పొరేటర్ గా ఆయన 98వ వార్డు ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రస్తుత మేయర్ పదవి ఆయన్ని వరించినందుకు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నతమైన సేవలు విశాఖ నగర్ ప్రజలకు అందించాలని కోరుతూ నగర మేయర్ పీల శ్రీనివాసరావు కి అభినందనలు తెలియజేసి శాలువాతో సత్కరించుకొని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిటీ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీమంతుల మనోజ్ కుమార్,ఉపాధ్యక్షులు రూప గుణశేఖర్,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**వలిగొండ,మే 17(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ ప్రభుత్వ ధాన్యం కనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. శనివారం రోజున ఆయన మండల పరిధిలోని పొద్దుటూరు,ఏ దులగూడెం, పిఎస్సిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను నాతాలగూడెంలో,ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రంలో నిల్వ ఉంచడానికి వీలు లేదన్నారు. కొనుగోలు కేంద్రంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆలస్యం వహించొద్దని అన్నారు.




## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**ఏలూరు జిల్లా,మే 17 (ప్రజాక్షేత్రం):** కామవరపుకోట మండలం గుంటుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి నెల మూడో శనివారము నిర్వహించు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజుగుంటుపల్లి పంచాయతీ లో గ్రామ సభ ను ఏర్పాటు చేసి ప్రోగ్రాం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం చలివేంద్రం ద్వారా మజ్జిగ పంపిణీ చేశారు.అలాగే మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి టాబ్లెట్లు ఓఆర్ఎస్ పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ సెక్రటరీ ,బి. రత్నకుమారి మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత ను పరిరక్షించుకోవడానికి ప్రజలకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుంటుపల్లి సర్పంచ్ గోరింక దాసు,ఎంపీటీసీ కంఠమనేని పుష్పరాజ్యం,టిడిపి గ్రామ ప్రెసిడెంట్ బేతిన వెంకటరావు, కంఠమనేని అంజి మూర్తి, మరియు కూటమి నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## వేసవి శిక్షణ తరగతులలో విద్యార్థుల ప్రతిభ కు పదును

**పెయింటింగ్స్ లో పోటీపడుతున్న విద్యార్థులు**

**నిజామాబాద్,మే 17(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులలో ఆర్మూర్ మండలం పెర్కిట్ విద్యార్థులు తమలో ఉన్న నైపుణ్యాన్ని బయటకు తీస్తూ వారి భావాలని ఈ చిత్రాల రూపంలో వ్యక్తపరుస్తున్నారు.ప్రస్తుతం భారత్,పాకిస్తాన్ యుద్ధం ను ను చిత్రీకరించిన చిత్రం పలువురిని ఆకర్షిస్తున్నాయి.ప్రధానోపాధ్యాయులు, సపోర్ట్, ఇన్స్ట్రక్చర్స్ ఇచ్చిన మెళుకువలను పాటిస్తూ విద్యార్థులు గీసిన మెమొరీ డ్రాయింగ్స్ పలువురిని ఎంత గానో ఆకట్టుకుంటున్నాయి.అబ్బురపరిచే చిత్రాలని గీసిన విద్యార్థులను ఉపాధ్యాయ సంఘ నాయకులు అభినందించారు.ఈ సందర్భంగా ఇన్స్ట్రక్చర్ ముత్యం ను ఉపాధ్యాయ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 17న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపిన ప్రిన్సిపాల్ సత్యనారాయణ

**జోగులాంబ గద్వాల,మే 17(ప్రజాక్షేత్రం):** జోగులాంబ గద్వాల ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 17న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేళాలో కేఎల్ గ్రూప్ వారి ఎస్ కే సేఫ్టీ వింగ్ వారు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. పదోతరగతి,ఇంటర్మీడియట్, ఐటీఐ పాసైన యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్ 91105 23925 ను సంప్రదించాలని సూచించారు.





## ములుగు జిల్లాలో 20 మంది మావోయిస్టులు అరెస్ట్?

**ములుగు జిల్లా,మే 17(ప్రజాక్షేత్రం):**ములుగు జిల్లా పోలీసులు భారీగా మావోయిస్టులను అరెస్టు చేసి మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురు దెబ్బ కొట్టారు. ములుగు జిల్లాలో మావోయిస్టులకు భారీ ఎదురు దెబ్బ తగిలింది.మావోయిస్టులపై ఆపరేషన్ కగార్ ఎఫెక్ట్ చూపిస్తుంది.సుమారు ఎనిమిది మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోగా,మరో 20 మంది అరెస్ట్ అయ్యారు.తెలంగాణచత్తీస్ ఘడ్ సరిహద్దుల సమీపంలో గల వెంకటాపురం,వాజేడు, పేరూర్,పోలీస్ స్టేషన్ పరిధిలోగల కర్రే గుట్ట అటవీ ప్రాంతంలో భారీ ఆపరేషన్ నిర్వహించి మొత్తం 20 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు.వారి దగ్గర నుంచి భారీగా ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ శబరిష్ ఎదుట వివిధ హోదాల్లో పని చేస్తున్న మావోయిస్టు పార్టీ సభ్యులు ఈరోజు లొంగిపోయారు.తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోవడానికి నక్సలైట్లు సుముఖత చూపిస్తున్నారు.పోలీసులు నిర్వహిస్తున్న పోరు కన్నాఊరు మిన్న..మన ఊరుకి తిరిగి రండి అనే కార్యక్రమంతో సత్ఫలితాలు ఇస్తున్నాయి.అయితే,లొంగిపోయిన మావోయిస్టుల మీద ఉన్న రివార్డులు 24 గంటల్లో వారీ ఆకౌంట్లో జమ చేస్తున్నామని ఎస్పీ శబరిష్ తెలిపారు.లొంగిపోయిన మావోయి స్టులకి పునరావాసం కల్పించి అన్ని విధాల ఆదుకుంటాం అని హామీ ఇచ్చారు.వారి ఆరోగ్య సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం అని పేర్కొన్నారు.

# బోరిగాంలో కేసుల భయం..

**ముధోల్ మే 17(ప్రజాక్షేత్రం):** ముధోల్ మండలంలోని బోరిగాం గ్రామంలో సోమవారం జరిగిన ఘటన నేపథ్యంలో పోలీసులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిపై కేసులు నమోదు చేశారు. దీంతో గ్రామంలో ప్రస్తుతం అరెస్టు భయం నెలకొనడంతో కొంతమంది ఇల్లు విడిచి వేరే గ్రామాల్లో బంధువుల ఇంటికి వెళ్తున్నారు. గత ఐదురోజుల క్రితం గ్రామంలో బుద్ధ విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా గ్రామంలో ఇరు గ్రూపులు రాళ్లదాడికి పాల్పడడంతో ఉద్రిక్తత దారితీసింది. దీంతో శాంతిభద్రతలకు విఘాతం కలగడంతో నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ,బైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనపై ఇప్పటికే ముధోల్ పోలీస్ స్టేషన్లో గ్రామస్తులపై వేర్వేరు కేసులు నమోదు అయ్యాయి .ఇప్పటికే ఐదుగురు ముఖ్య వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించిన విషయం తెలిసిందే. ఈ కేసుల్లో ప్రమేయం ఉన్న వారిని గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు. సంఘటన జరిగిన రోజు తీసిన వీడియో ఆధారంగా పోలిసులు విచారణ ప్రారంభించారు. ఈ ఘటనను జిల్లా ఎస్పీ సీరియస్ గా తీసుకున్నారు. సంఘటన జరిగిన రోజు ఎస్పి చాకచక్యంగా వ్యవహరించి భారీ సంఖ్యలో పోలీసులను మోహరించి గొడవను సద్దుమణిగించారు. ముధోల్ సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో ఎస్సై సంజువ్ లు ఈ కేసుల పై విచారణ ప్రారంభించారు. ఈ గొడవలకు కారణమైన వారిని , అనుమానితులను అదుపులోకి తీసుకొని వీడియో ఆధారంగా విచారిస్తున్నారు. ప్రమేయం లేని వారిని వదిలి పెడుతున్నారు. ఈ ఘటనలో ప్రమేయం ఉన్న వారిని వీడియో ఆధారంగా గుర్తించి నిందితులను అరెస్టు చేసి ,నోటీసులు జారీ చేస్తున్నారు. దీంతో గ్రామంలో అరెస్ట్ ల భయం నెలకొనడంతో చాలామంది గ్రామం నుండి ఇతర గ్రామాలకు, తమ బంధువుల ఇంట్లో తలదాచుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామంలో ఎక్కడ చూసిన పలు ఇండ్లు తాళాలు దర్శనమిస్తున్నాయి. గ్రామాల్లోని ప్రధాన రోడ్లపై కూడా జనసంచారం శనివారం నామమాత్రంగా కనిపించింది. గొడవల్లో ప్రమేయం ఉన్న వారిని మాత్రమే అరెస్ట్ చేస్తామని పోలీసులు ప్రకటిస్తున్నప్పటికీ, గ్రామంలో మాత్రం కేసుల భయంతో పలువురు ఇండ్లు విడిచిపోతున్నరు. ఈ ఘటన చాలా సున్నితమైనది కావడంతో జిల్లా ఎస్పీ శాంతిభద్రతలను కాపాడటానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా గ్రామంలో గత ఐదు రోజులుగా పోలీస్ పికెటింగ్ లు , ప్రత్యేక బందోబస్తు, పెట్రోలింగ్ సైతం పోలిసులు నిర్వహిస్తున్నారు. శాంతిభద్రతలను ఉల్లంఘించిన వారు ఎంతటివారైనా వదిలి పెట్టేది లేదని పోలీసులు హెచ్చరిస్తున్నారు.



## వరంగల్ క్రైమ్ నూతన ఏసీపి గా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమార్...

**నర్సంపేట,మే17(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ క్రైమ్ విభాగం నూతంగా ఏసీపీగా నియమించబడిన వి కిరణ్ కుమార్ శనివారం క్రైమ్స్ ఏసిపి గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏసీబీ కిరణ్ కుమార్ ను అధికారులు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలియజేశారు.






## ఆఫీస్ బాయ్ ను చెప్పుతో కొట్టిన సీఐ.

**హైదరాబాద్ మే 17(ప్రజాక్షేత్రం):** మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వారి నుంచి నీవు డబ్బులు వసూలు చేసుకొని నాపై చెబుతావా.. నా మీద లేనిపోని ఆరోపణలు చేస్తావా అంటూ కళ్యాణదుర్గం ఎక్సైజ్ సీఐ హసీనాభాను ఆఫీస్ బాయ్‌ని చెప్పుతో కొట్టారు. ఈ వీడియో శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎక్సైజ్ కార్యాలయం పరిధిలో మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వారి నుంచి సదరు సీఐ ప్రతి నెలా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇదే విషయంపై ఆఫీస్ బాయ్ నాని ఎక్సైజ్ ఉద్యోగుల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఆ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఈమధ్యే ఆమెతో మాట్లాడేందుకు వచ్చారు. ఈ క్రమంలో ఆఫీస్ బాయ్‌ని సీఐ పిలిపించారు. ఆయన మాట్లాడుతుండగా దురుసుగా ప్రవర్తించడమే కాకుండా వారి ఎదుట చెప్పుతో కొట్టారు. ఈ ఘటన అనంతపురం ఎక్సైజ్ స్టేషన్ లో రెండు రోజుల క్రితం జరిగినట్లు సమాచారం

## ఘోరం..ఫ్లష్ చేయడంతో పేలిన టాయిలెట్ సీటు..

**హైదరాబాద్ మే 17(ప్రజాక్షేత్రం):**

ఉత్తర ప్రదేశ్ లో దారుణం చోటు చేసుకుంది. ఫ్లష్ చేయడంతో టాయిలెట్ సీటు పేలింది. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. యూపీలోని నోయిడాలో అషు అనే వ్యక్తి టాయిలెట్‌ను వినియోగించిన తర్వాత ఫ్లష్ చేయడంతో అది పేలింది. దీంతో ఆ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మురుగునీటి పైపుల్లో మీథేన్ వాయువు పేరుకుపోవడం ఈ పేలుడుకు కారణంగా తెలుస్తోంది. 35 శాతం కాలిన గాయాలైన అతడ్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇలాంటి ఘటన జరగడం తొలిసారి అని, ఐ. ఐ.టీ నిపుణుల సహాయం తో పరిశీలించి దర్యాప్తు చేస్తామని అధికారులు వెల్లడించారు. అయితే ఈ సంఘటన బయటకు రావడంతో జనాలందరూ భయపడిపోతున్నారు. ఫారం టాయిలెట్స్ లో బాత్రూం పోయేందుకు భయపడిపోతున్నారు. ఇలా పేలుడం వింతగా ఉందని కొంతమంది ఆందోళన చెందుతున్నారు.



## కాటమయ్య స్వామి ఘనంగా బోనాల పండుగా

**డోర్నకల్, మే 17(ప్రజాక్షేత్రం):**మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ డివిజన్ లోని గొల్ల చెర్ల గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన కాటమయ్య స్వామి బోనాలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, హారతీ, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామంలోని ప్రధాన వీధులగుండా మహిళలు బోనాలను ఊరేగింపుగా డీజే సౌండ్ లతో డప్పు సప్పులతో డ్యాన్స్ లను చేసుకుంటూ ఆలయానికి చేరుకొని ఆలయంలో నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ఉత్తరాఖండ్‌లో తప్పిన పెను ప్రమాదం

**హైదరాబాద్ మే 17(ప్రజాక్షేత్రం):**

ఉత్తరాఖండ్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కేదార్‌నాథ్ వద్ద పెను ప్రమాదం తప్పింది. చార్‌ధామ్ యాత్రలో భాగంగా ఎయిమ్స్ రిషికేశ్ హెలీ ఎయిర్ అంబులెన్స్ సాంకేతికగా లోపంతో ఒక్కసారిగా క్రాష్ ల్యాండ్ అయ్యింది. ఈ ఘటనలో హెలికాప్టర్ వెనుక భాగం పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో ఓ వైద్యుడు, కెప్టెన్, వైద్య సిబ్బంది మొత్తం ముగ్గురు ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనలో ఆ ముగ్గురికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.



## పట్టు తప్పితే ప్రాణాలకే ప్రమాదం..

**ప్రమాదపుటంచున ప్రయాణం వద్దు---**
**సజ్జనార్ ట్వీట్**

**హైదరాబాద్ మే 17(ప్రజాక్షేత్రం):** హైదరాబాద్ మహానగరంలో రోడ్డుప్రమాదాలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి. నగరంలోని వివిధ ప్రాంతాల్లో తరచూ వాహనదారులు ప్రమాదాల బారిన పడడం సర్వసాధరణంగా మారింది. ట్రాఫిక్ పోలీసులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా కొంతమంది ఏమీ పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల ఓ వాహనదారుడు బైక్ తీవ్ర నిర్లక్ష్యంతో ప్రయాణిస్తున్న ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఫోటోను చూస్తే, ఆ వ్యక్తి బైక్‌పై పెద్ద పెద్ద మూటలు కట్టుకొని, ఆ మూటల మధ్య ఓ మహిళను వెనుక కూర్చోబెట్టుకుని ప్రయాణిస్తున్నాడు. ఈ ప్రమాదకర ప్రయాణ దృశ్యాన్ని ఆర్‌టిసి ఎండి సజ్జనార్ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో షేర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ, పట్టు తప్పితే ప్రాణాలకే ప్రమాదం. ప్రమాదమని తెలిసినా, కొందరు ఇలాగే నిర్లక్ష్యంగా ప్రయాణిస్తున్నారు అని అన్నారు. సమయాన్ని ఆదా చేయాలని, గమ్యస్థానానికి త్వరగా చేరుకోవాలని ఉండే తాపత్రయంతో కొన్ని చిన్న నిర్ణయాలు పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని ఆయన హెచ్చరించారు. మీ క్షేమమే ముఖ్యమని గుర్తుంచుకోండి. ప్రమాదపుటంచున ప్రయాణం చేయకండి. సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యం ఇవ్వండి అంటూ ప్రజలకు ఆర్‌టిసి ఎండి సజ్జనార్ సూచించారు.

## నిజాం కాలేజీలో హాల్ టికెట్ల కోసం విద్యార్థుల ఆందోళన

**హైదరాబాద్ మే 17(ప్రజాక్షేత్రం):**

75% హాజరు లేకపోవడంతో హాల్ టికెట్లు నిరాకరించారంటూ శనివారం హైదరాబాద్ బషీర్ బాగ్ లోని నిజాం కాలేజీ విద్యార్థులు ఆందోళనకు దిగారు. 350 మంది డిగ్రీ 2వ, 3వ సంవత్సరం విద్యార్థులు ప్రిన్సిపాల్పై వ్యతిరేక నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. ఈరోజు జరిగే 6వ సెమిస్టర్ పరీక్షను తోటి విద్యార్థులు బహిష్కరించగా, అందరికీ హాల్ టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## జవాన్ భూమి కబ్జా.. అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన

**దుబ్బాక మే 17(ప్రజా-క్షేత్రం):**

దేశం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న ఓ జవాన్ భూమికి రక్షణ లేకుండా పోయింది. రెవెన్యూ , పోలీసు అధికారులకు చెప్పుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది.దీంతో ఆయన ఒక వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా అది వైరల్‌గా మారింది. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం చౌదర్‌పల్లె గ్రామానికి చెందిన రామస్వామి అనే భారత సైనికుడి ఎకరం భూమిని తెల్ల కాగితం మీద పెద్దల సమక్షంలో కొనుగోలు చేసి.. సాగు చేసుకుంటున్నారు. ధరణి తప్పిదం వల్ల ఆ భూమి అమ్మిన వారి పేరే చూపిస్తుంది. దీంతో అదే గ్రామానికి చెందిన వీఆర్వో తన సోదరుడి పేరు మీద చేయించి కబ్జా చేశారని ఆరోపించారు.ఈ విషయాన్ని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఆర్డీవో, కలెక్టర్లు పట్టించుకోవడం లేదన్నారు. అంతేకాక అక్రమార్కులు తన తల్లి దండ్రులను బెదిరిస్తున్నారని, తన భూమి తనకు దక్కేలా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.





## సత్యం చెప్పలేని సమాజం: సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ మే 17(ప్రజాక్షేత్రం):**

సామాజిక వ్యవహారశైలిలో కొట్టోచ్చే మార్పు చోటు చేసుకుంది. ఈ క్రమంలో పౌరులు అత్యధిక సంఖ్యలో ఎక్కడా సత్యం వైపు నిలబడటం లేదని సుప్రీంకోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. ఇది ఇప్పటి సత్యం అయితే ఇది ఆవేదనాయుతం అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 2017 లో జరిగిన భివాండి కార్పొరేటర్ (కాంగ్రెస్) మనోజ్ మహత్రే హత్యోదంతంలో కేసువిచారణ క్రమంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. అప్పటి హత్య ఘటనలో పలువురి వాంగ్మూలాలు ఇతరత్రా ఆధారాలు ఉన్నప్పటికీ , వేరే ఆధారాలపై మహారాష్ట్ర ప్రభుత్వం ఆధారపడి ఉంటోందని ప్రశ్నించారు. హత్యకేసులో ప్రధాన నిందితుడు ప్రశాంత్ భాస్కర్ మహత్రే బెయిల్ దరఖాస్తు విచారణ క్రమంలో న్యాయమూర్తులు సూర్యకాంత్, ఎన్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం స్పందించింది. ఈరోజుల్లో ఎవరు కూడా నిజాలను చెప్పేందుకు ముందుకు రావడం లేదని, భయాలతో సామాజిక విలువలు అడుగంటుతున్నాయని, ఈ కేసు క్రమంలో సాక్షులను బెదిరించే తంతు సాగుతోందని, అయితే విలువల క్షీణత నేపథ్యంలో సత్యం మరుగునపడుతోందన్నారు.

# హరీశ్, కవిత డమ్మీ అయ్యారు... బీఆర్ఎస్ చీలిపోతుంది: మహేశ్వర్ రెడ్డి

- బీఆర్ఎస్‌లో 'నాలుగు స్తంభాలాట' నడుస్తోందన్న బీజేపీ నేత ఏలేటి
- హరీశ్ రావు నేతృత్వంలో పార్టీ చీలిక దిశగా అడుగులు వేస్తోందని వ్యాఖ్య
- కేటీఆర్‌కు అన్నీ కట్టబెట్టడంపై కవిత తీవ్ర అసంతృప్తిగా ఉన్నారన్న ఏలేటి

**హైదరాబాద్ మే 17(ప్రజాక్షేత్రం):**



బీఆర్ఎస్ లో తీవ్రమైన అంతర్గత విభేదాలు నడుస్తున్నాయని, ఇది పార్టీ చీలికకు దారితీయవచ్చని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావు నేతృత్వంలో బీఆర్ఎస్ చీలిపోయే దిశగా అడుగులు పడుతున్నాయని ఆయన జోస్యం చెప్పారు. కేవలం పది మంది ఎమ్మెల్యేలు పార్టీని వీడితే బీఆర్ఎస్ శాసనసభాపక్షం చీలిపోవడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంలోనే తండ్రి, కొడుకు, కూతురు, అల్లుడి మధ్య తీవ్రమైన విభేదాలున్నాయని మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఇటీవల జరిగిన పార్టీ రజతోత్సవ సభలో కేటీఆర్‌కే పూర్తి ప్రాధాన్యత దక్కిందని, హరీశ్ రావు, కవితలకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదని, వారిని డమ్మీలుగా మార్చేశారని విమర్శించారు. కేసీఆర్ కూడా అనారోగ్య కారణాలతో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం లేదని, సభలోనూ ఆయన ఉత్సాహంగా కనిపించలేదని తెలిపారు. తన తర్వాత కేటీఆరేనని కేసీఆర్ పరోక్షంగా ప్రకటించారని, ప్రస్తుతం కేటీఆర్ డిఫాల్ట్ ప్రెసిడెంట్‌గా వ్యవహరిస్తున్నారని అన్నారు. కవిత తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, పార్టీలో ఆధిపత్య పోరు తారస్థాయికి చేరిందని మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్పు, పూలే విగ్రహం ఏర్పాటు వంటి కవిత నిర్ణయాలకు పార్టీ నుంచి మద్దతు లభించలేదని గుర్తుచేశారు. పదవులు, ఆస్తులన్నీ కేటీఆర్‌కే కట్టబెడుతున్నారంటూ కవిత లేఖ ద్వారా తన అసమ్మతిని వ్యక్తం చేశారని, త్వరలోనే ఆ లేఖ బయటకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. తనను రాజకీయంగా అణచివేసేందుకు కేటీఆర్ కుట్ర పన్నుతున్నారని కవిత ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో హరీశ్ రావు, కవితలు బీఆర్ఎస్‌ను చీల్చేందుకు తెరవెనుక ప్రయత్నాలు చేస్తున్నారని మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. కేటీఆర్ విదేశీ పర్యటనకు వెళ్లిన వెంటనే, ఈ నెలాఖరులోగా లేదా వచ్చే నెల మొదటి వారంలో బీఆర్ఎస్‌లో చీలిక రావచ్చని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ నాయకత్వంలో ఉంటే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదనే భావనతోనే హరీశ్ రావు, కవిత ఈ వ్యూహానికి పదును పెట్టారని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.




## తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ స్పందనకు కాలనీవాసుల సమస్య క్లియర్



**తలకొండపల్లి మే 17(ప్రజాక్షేత్రం):** మండల కేంద్రంలో నీ మొదటి వార్డులో అండర్ డ్రైనేజ్ స్టోరేజ్ మరియు దోమల బెడద సమస్య వల్ల కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని పలుమార్లు వినతి పత్రాలు సమర్పించిన లాభం లేదంటూ కాల నీవాసుల విజ్ఞప్తి మేరకు తనవంతుగా తలకొండపల్లి యువ నాయకుడు పెరుమండ్ల పెరుమండ్ల సురేష్ చొరవ తీసుకొని వారి ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకొని సంబంధిత గ్రామ పంచాయతీ అధికారి సెక్రటరీకి అక్కడ ఉన్న సమస్యను సామాజిక మాధ్యం ద్వారా ఫోన్లో మాట్లాడి ఆ కాలనీవాసుల సమస్యను గుర్తించి వీలైనంత తొందరలో డ్రైనేజ్ స్టోరేజ్ దోమలు బెడద నుంచి విముక్తి చేయవలసిందిగా కోరారు. దోమల బెడదను నివారించుటకై కావలసిన కావలసిన కెమికల్స్ స్ప్రే ను ఉపయోగించి పిచికారి చేయగలరని వారి దృష్టికి తీసుకపోవడంతో గ్రామపంచాయతీ సెక్రటరీ తక్షణమే సానుకూలంగా స్పందించి వీలైనంత తొందరలో ఆ యొక్క సమస్యను కెమికల్ స్ప్రే ద్వారా డ్రైనేజ్ స్టోరేజ్ దోమల బెడద సమస్యను నివారించుటకై కృషి చేస్తానంటూ తెలియజేసిన తదనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది స్టోరేజ్ లో కెమికల్ స్ప్రే దోమల స్ప్రేను పిచికారి చేస్తున్నందుకు ప్రత్యేకంగా గ్రామపంచాయతీ సెక్రటరీ కి మరియు వారి సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ ప్రజలు కూడా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని బాధ్యతాయుతంగా ఉంటూ ఎలాంటి డెంగ్యూ మలేరియా వంటి అనారోగ్యాలు దరిచేరకుండా జాగ్రత్తలు వహిస్తూ ఆరోగ్యంగా ఉండాలని తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ కోరడం జరిగింది.




## మానవత్వం చాటుకున్న శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ సభ్యులు

**మునిసిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది.**

**శంకర్ పల్లి మే 17(ప్రజాక్షేత్రం):** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో గత వారం రోజులుగా ఓ మహిళ అర్ధనగ్నంతో పట్టణంలో తిరుగుతూ ఉంది. కాగా ఈ విషయం తెలుసుకున్న శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ సభ్యుడు రామ్ రెడ్డి అర్ధనగ్నంగా తిరుగుతున్న మహిళలను చూసి చలించిపోయాడు. వెంటనే అతడు సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్ కు ఈ విషయం తెలపడంతో ఆయన శనివారం శంకర్ పల్లి మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్ కు ఈ విషయం తెలిపారు. వెంటనే అధికారి తమ పారిశుద్ధ్య సిబ్బందితో అర్ధ నగ్నంగా తిరుగుతున్న మహిళలకు స్నానం చేయించి చీర కట్టించారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు సమాజంలో ఎక్కడ జరిగిన మానవతా హృదయంతో అందరూ సహకరించి ఆదుకోవాలని అన్నారు. ఈ సంఘటనకు వెంటనే స్పందించిన మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, మున్సిపల్ పారిశుద్ధ్య మహిళ లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ సభ్యులు కరాటే రవీందర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్వో కార్యాలయంలో సిబ్బంది నిర్లక్ష్యం.. తడిసి ముద్దైన డాక్యుమెంట్లు



**జగిత్యాల మే 17(ప్రజాక్షేత్రం):** ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అర్జీదారులు పెట్టుకున్న డాక్యుమెంట్లు వర్షానికి తడిసి పోయాయి. జగిత్యాల రూరల్ ఎమ్మార్వో కార్యాలయంలో కిటికీ పక్కనే పలు రికార్డులను ఉంచి సిబ్బంది వెళ్ళిపోయారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షం కారణంగా అవన్నీ తడిసి ముద్దయ్యాయి. ఎంతో జాగ్రత్తగా భద్రపరచాల్సిన ఫైళ్లను గదిలో కిటికీ పక్కన కింద పడేయడంతోనే తడిసి పోయినట్లు తెలుస్తోంది. మరోవైపు తడిసిన ఫైళ్ళ పక్కనే ఇన్వర్టర్ బ్యాటరీలు ఉన్నాయి. వర్షానికి బ్యాటరీలు తడిసి అనుకోని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారంటూ కార్యాలయ సిబ్బంది తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే కార్యలయ సిబ్బంది మాత్రం, ఇన్వెటర్లు పనిచేయడం లేదని అంతే కాకుండా, ఆ అప్లికేషన్స్ డేట్ అయిపోయినవని అందుకే పక్కన పెట్టామని తెలిపారు.




## ఓనర్ భార్యతో డ్రైవర్ రాసలీలలు.. కోటి ఇస్తావా, పెళ్లాన్ని వదిలేస్తావా!

- హైదరాబాద్‌లో ఓ రాసలీల బాగోతం సంచలనం రేపింది.
- బంజారాహిల్స్‌లో కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న ఇఫ్తికార్ ఆహ్మద్..
- ఓనర్ భార్యతో అక్రమ సంబంధం
- ఫొటో, వీడియోలు చూపించి కోటి రూపాయలు డిమాండ్.
- ఓనర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు.

**హైదరాబాద్ మే 17(ప్రజాక్షేత్రం):** హైదరాబాద్‌లో ఓ డ్రైవర్ రాసలీల బాగోతం సంచలనం రేపింది. ఓనర్ భార్యతోనే అక్రమ సంబంధం పెట్టుకున్న డ్రైవర్.. ఆ దంపతులకు ఊహించని షాక్ ఇచ్చాడు. కొన్నేళ్లుగా గుట్టు చప్పుడు కాకుండా నడుస్తున్న బాగోతాన్ని రహస్యంగా కెమెరాల్లో బంధించాడు. ఆమెకు తెలియకుండా సన్నిహితంగా ఉన్న ఫొటో, వీడియోలు రికార్డు చేశాడు. అయితే ఇల్లీగల్ రిలేషన్ ఆమె భర్త యజమానికి తెలియడంతో బ్లాక్ మెయిల్ మొదలుపెట్టాడు. ఏకంగా కోటీ రూపాయలు ఇస్తావా, భార్యను వదిలేస్తావా అంటూ వార్నింగ్ ఇవ్వడంతో అసలు బాగోతం బయటపడింది. శృగారం చేస్తూ ఫొటో, వీడియోలు. ఈ మేరకు బంజారాహిల్స్‌లో ఓ ఇంట్లో కారు డ్రైవర్ గా పనిచేస్తున్న ఇఫ్తికార్ ఆహ్మద్.. ఓనర్ భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. కొన్నాళ్లు బాగానే ఉన్నా.. ఆ తర్వాత అసలు రూపం బయటపెట్టాడు. ఆమెతో శృగారం చేసిన ఫొటో, వీడియోలను అడ్డుపెట్టుకుని డబ్బులు డిమాండ్ చేశాడు. కోటి రూపాయలు ఇవ్వాలని లేదంటే బాగోతం అంతా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానంటూ బెదిరింపులు మొదలుపెట్టాడు. అంతేకాదు తన భార్యకు విడాకులు ఇవ్వాలంటూ ఓనర్ ను బెదిరించాడు. అయితే మొదట మధ్యవర్తుల ద్వారా ఈ కేసు సెటిల్ చేసుకోవాలని చూసినా కుదరలేదు. చివరికి అతని టార్చర్ మరింత పెరగడంతో ఆ యజమాని బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఇఫ్తికార్ ఆహ్మద్‌పై కేసు నమోదు చేసి పరారిలో వున్న అతనికోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




## సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీ ఎర్రబోలు రాజిరెడ్డి ఆధ్వర్యంలో.....

కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారిని బీహార్ పోలీసులు హింసించి మరియు అంబేద్కర్ హాస్టల్‌లో దళిత విద్యార్థులను కలవకుండా ఎలా ఆపారో మనమందరం చూశాము, మోడీ మరియు నితీష్‌కుమార్ లు రాహుల్ గాంధీ ప్రజలలో పెరుగుతున్న ఆదరణ చూసి ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ దేశం లో లేకుండా చేయాలనే ఒక మతతత్వ బీజేపీ పార్టీ కి త్వరలోనే దేశ ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం అని దానికి ఈ కేసులు, ఎఫ్ఎఆర్ లు స్పష్టమైన సంకేతం అని ఇప్పుడు, దర్భంగా పోలీసులు రాహుల్ గాంధీ గారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వచ్చిన నివేదికలు వారి పాలిత రాష్ట్రాలలో బిజెపిఎన్డీఏ రాజకీయ ప్రతీకారం కొనసాగుతోందని రుజువు చేస్తున్నాయి

రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి పిలుపు మేరకు ఈ రోజు సిద్దిపేట నియోజకవర్గంలోని ముస్తాభాద్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది* ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరిలు ఎర్రబోలురాజిరెడ్డి బొమ్మల ప్రవీణ్ కుమార్ సిద్దిపేట అసెంబ్లీ ప్రెసిడెంట్ వాహబ్ సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షుడు అనిల్ రెడ్డి ఉపాధ్యక్షుడు సంపంగి నవీన్ కుమార్ అజయ్ వాసర గయాసుద్దీన్ అజ్మత్ సాయి ప్రతాప్ నరేష్ వివిధ మండలాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొనడం జరిగింది..



## సీవీ ఆనంద్‌ను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మే 17(ప్రజాక్షేత్రం):**

మాదక ద్రవ్యాల నియంత్రణలో 138 దేశాలతో పోటీ పడి తెలంగాణ పోలీసు ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానాన్ని సాధించడం గర్వకారణంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. 'ఎక్సలెన్స్ ఇన్ యాంటీ నార్కొటిక్స్' కేటగిరీలో మొదటి బహుమతిని అందుకున్న సందర్భంగా హైదరాబాద్ సీటీ పోలీస్ సీవీ ఆనంద్ శనివారం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. దుబాయ్‌లో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ పోలీస్ సమ్మిట్ 2025లో హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ కు అరుదైన గౌరవం దక్కిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.



## దుబ్బాక ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయండి..!!

**దుబ్బాక:** గత రెవెన్యూ శాఖ మంత్రి ని గత కొన్నేళ్ళుగా దుబ్బాక ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరుతూ నియోజకవర్గ ప్రజలు, పాలకులకు అనేక సార్లు కలిసి వినతులు అందజేశారని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాక ను ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసి దుబ్బాక ప్రజలు కన్న కలలు నిజం చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కలిసి కోరారు. శనివారం ఓ సభలో మంత్రితో పాటు ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో దుబ్బాక రెవెన్యూ డివిజన్ చేసి దుబ్బాక ప్రజల ఆకాంక్ష నెరవేర్చాలని ఎంపీ రఘునందన్ రావు మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. దుబ్బాక ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఉద్యమం కు ముందే ఈ ప్రాంత ప్రజలు దుబ్బాక ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరుతూ అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి తేవడం జరిగిందన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా దుబ్బాక ప్రజలు రెవెన్యూ డివిజన్ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కు అనేక వినతులు అందజేశారు. తప్పకుండా దుబ్బాక ను రెవెన్యూ డివిజన్ గా చేస్తామని చెప్పిన పాలకులు ప్రజలను మభ్య పెట్టారే కాని పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వం దుబ్బాక ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయలేకపోయిందన్నారు. దుబ్బాక విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలతోనే కాలం గడిపారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు ఏర్పాటు చేశారని చెప్పారు. కాని అప్పుడు దుబ్బాక ను ఎందుకు రెవెన్యూ డివిజన్ గా చేయలేదన్నారు. దుబ్బాకను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని తన వంతు కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే తనకు కలిసి వచ్చిన ప్రతి దానిని విడిచిపెట్టకుండా రాష్ట్ర మంత్రులను కలిసినపుడు దుబ్బాక రెవెన్యూ డివిజన్ గా గుర్తించి వారి దృష్టికి తీసుకుపోతున్నామని చెప్పారు. ఈ రోజు కూడ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా ఆయన వెంటనే స్పందించారని తెలిపారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

- గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి
- తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో మంజూరు
- కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ లో కూడా కోతలను విధించడం బాధాకరం

ప్రజాక్షేత్రం గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి **మే:17** గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట చంద్ర శేఖర రావు సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 47 మంది లబ్ధిదారులకు అందజేసిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వంలో లక్షలాది మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స కోసం ప్రజలు బయట నుండి అప్పులు చేసి వైద్యాన్ని చేయించుకోవడం జరుగుతుందన్నారు. గతంలోని కెసిఆర్ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు లో గరిష్ట మొత్తాన్ని ఇచ్చేది అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరులో కూడా కోతలను విధించడం తక్కువ అమౌంట్ను సాంక్షన్ చేయడం బాధాకరమన్నారు. గజ్వేల్ కు చెందిన గుంటుకు బాలకృష్ణ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సకు దాదాపు 47 లక్షల వరకు ఖర్చు పెట్టడం జరిగింది. 47 లక్షల బిల్లును సీఎంఆర్ఎఫ్ కు అప్లై చేస్తే 60 వేల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయడం చాలా దారుణం అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను



పెంచి సీఎంఆర్ఎఫ్ కు అప్లికేషన్ పెట్టుకున్న వారికి గరిష్ట మొత్తం మంజూరు చేసి ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, వర్గల్ ఎంపీపీ లతా రమేష్ గౌడ్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, మరికంటి కనకయ్య, గుంటుకు రాజు, రహీం, హైదర్ పటేల్, ఉపేందర్ రెడ్డి, కిరణ్ గౌడ్, ఉమర్, అహ్మద్, అబ్దుల్, రాజు, కరీం లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 19 నుంచి స్విమ్మింగ్ పోటీలు

**ప్రజాక్షేత్రం, సిద్దిపేట అర్బన్:**



ఈ నెల 19న ఉదయం 10 గంటలకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నందు జిల్లా క్రీడా అధికారి సంస్థ సిమ్మింగ్ పూల్ నందు సీనియర్ పురుషుల,మహిళ జిల్లా స్థాయి సిమ్మింగ్ ఎంపికలు జరుగును ఇందులో ఫ్రీ స్టైల్, 50 మీటర్స్, 100 మీటర్స్, 200 మీటర్స్, బటర్ఫ్లై, 50 మీటర్స్, 100 మీటర్స్, 200మీటర్స్, బెస్ట్ స్టాక్ 50 మీటర్స్, 100 మీటర్స్, 200 మీటర్స్, బ్యాక్ స్ట్రోక్ 50 మీటర్స్, 100 మీటర్స్, 200 మీటర్స్, ఎంపికలు జరుగుతాయి అని సిద్దిపేట జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుండి ప్రవీణ్ తెలిపారు. ఇందులో మొదటి స్థానం సాధించిన క్రీడాకారులు క్రీడాకారిణిలు ఈనెల 25వ తేదీన సికింద్రాబాద్ స్విమ్మింగ్ పూల్ లో జరిగే ఏడవ రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొంటారని, రాష్ట్ర స్థాయిలో పాల్గొనే క్రీడా క్రీడాకారులు అందులో విజయం సాధించిన వారికి జాతీయ స్థాయిలో ఎంపికలు ఉండును. ఇందులో పాల్గొనే క్రీడాకారులు స్విమ్మింగ్ కార్యదర్శి ప్రవీణ్ ని సంప్రదించాల్సిన సెల్ నెంబర్ 9989 465 420, 9440978700 రిజిస్ట్రేషన్ ఫీజు రూ.200లు ఈవెంట్ కి రూ 100లు చెల్లించి పేరు నమోదు



# కరెంట్ షాక్ తో గేదె మృతి

ప్రజాక్షేత్రం గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి **మే:17** కరెంట్షాక్ కొట్టి గేదె మృతిచెందిన ఘటన శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో జరిగింది. చాడ నర్సారెడ్డి రైతుకు చెందిన గేదె రోజు మాదిరిగానే వ్యవసాయ పొలం వద్ద గేదె మేపుతున్నాడు మేసుకుంటూ వెళ్లి ట్రాన్స్ఫార్మర్ మేన్ వైర్ తగిలి ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. పాలు ఇచ్చే గేదే సుమారు 1 లక్ష రూపాయలు ఉంటుంది అని రైతు తెలిపాడు. తనకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని చాడ నర్సారెడ్డి కొరాడు.



# సీపీఐ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- వేచరేణి బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
- వేచరేణి గ్రామ శాఖ కమిటీ ఎన్నిక..

ప్రజాక్షేత్రం చేర్యాల **17మే** భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామంలో శనివారం నిర్వహించిన సిపిఐ గ్రామ శాఖ 3వ మహాసభ సందర్భంగా పార్టీ జెండాను సీనియర్ నాయకుడు బింగి దుర్గయ్య ఎగురవేశారు. అనంతరం పార్టీ మండల కమిటీ సభ్యుడు కర్రె ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అందె అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఆవిర్భవించిన సిపిఐ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ దేశవ్యాప్తంగా అలుపెరుగని పోరాటాలు నిర్వహించి కష్టజీవుల పక్షపాతి పార్టీగా నిలిచిందన్నారు. వంద సంవత్సరాల త్యాగాల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనని అన్నారు. వర్షాకాలం వస్తే వాగుల్లోంచి నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహించడంతో గ్రామస్తులు బావుల వద్దకు చేర్యాల పట్టణానికి వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడిన విషయం తెలిసిందేనని, వేచరేణి బ్రిడ్జి నిర్మాణానికి ఒక కోటి 96 లక్షలు మంజూరైనప్పటికీ పనులు నత్తనడకన సాగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సంబంధిత కాంట్రాక్టర్, ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, నంగి కనకయ్య, నంగి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వేచరేణి గ్రామ కమిటీ ఎన్నిక.**

గ్రామ శాఖ కార్యదర్శిగా ఎగుర్ల ఎల్లయ్య, సహాయ కార్యదర్శిగా బస్వరాజు నాగరాజు, ఎండి. హబీబ్, కోశాధికారిగా బండారి కనకయ్య, సోషల్ మీడియా అధ్యక్షుడిగా ఏగుర్ల నరేష్, ప్రచార కార్యదర్శిగా తరిగొప్పుల రాజయ్య, కార్యవర్గ సభ్యులుగా కర్రె స్వామి, పోలబోయిన యాదగిరి, బియ్య బాలరాజు, తాడూరి శ్రీనివాస్, తుప్పతి రాజలింగం, బస్వరాజు బాలనర్సు ఎన్నికయ్యారు.



# ఇందిరమ్మ మోడల్ ఇల్లుకు స్థలం కేటాయింపు

- జనాకర్షణ ప్రదేశం లో మోడల్ ఇల్లు నిర్మించాలి
- చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

**ప్రజాక్షేత్రం చిన్నకోడూరు మే 17:** చిన్నకోడూర్ మండల కేంద్రం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు ను విశాలమైన ప్రదేశం లో, జనకర్షణ ప్రాంతం లో నిర్మించాలని చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ అధికారులను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీరూపేద కుటుంబనీకి పక్క ఇందిరమ్మ ఇల్లు అనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా మొదటగా అన్ని మండల కేంద్రాలలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా చిన్నకోదూరు మండల కేంద్రం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ స్థలం ఎంపికలో గతంలో కేటాయించిన ఐకేపీ కార్యాలయ వెనుక భాగంలో కాకుండా దానిని వెంటనే నిలిపివేసి తహసీల్దార్ ఆఫీస్ ముందు భాగం లో విశాలంగా జనకర్షణ ప్రదేశం లో నిర్మించాలనీ మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ఇట్టి విషయాన్నీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ దృష్టికి తీసుకవెళితే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి స్థలం కేటాయించాలని తెలియజేయడం జరిగింది. నియోజకవర్గ ఇంచార్జ్ హరికృష్ణ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ టీం , అధికారుల తో కలిసి ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మించే ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అధికారులు ఎంపీడీఓ జనార్దన్, హౌసింగ్ డి ఈ శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సందబోయిన పర్శరాం యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్,యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుతా జయంత్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, యూత్ కాంగ్రెస్ తాజా ఉప అధ్యక్షులు ఉడుత ప్రశాంత్, నాయకులు మాసం శేషు, మంద శ్రీకాంత్, అనుపటి విజయ్ కుమార్, గాజుల రవి తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలోనే నడవాలి

- తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు
- గద్దర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన లెజెండ్

ప్రజాక్షేత్రం గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి **మే:17** ప్రపంచ మేధావి అయినటువంటి భారత రాజ్యాంగ రచించినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు ప్రజాయుద్ధ నౌక గద్దర్ మామిడాల గ్రామంలో విగ్రహ భూమి పూజ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ గుమ్మడివి వెన్నెల గద్దర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిరంతరం బహుజన వర్గాల కోసం అహర్నిశలు కృషిచేసి భారత రాజ్యాంగాన్ని అందించినటువంటి గొప్ప మేధావి ప్రపంచ దేశాలే గుర్తిస్తున్నాయి, కానీ భారతదేశంలో ఎందుకు బహుజనులను చిన్న చూపు చూస్తున్నారని కేవలం అంబేద్కర్ అంటే ఒకే సామాజిక వర్గానికి పరిమితం కాకుండా అంబేద్కర్ అంటే అందరివాడు అని ఆయన కలలు కన్న సమ సమాజ స్థాపన కోసం కృషి దళిత బహుజనులు చదువుతోనే సాధ్యమవుతుందని అంటరానితనాన్ని రూపుమాపాలని ఇప్పటికి కూడా సమాజంలో మనిషిని మనిషిగా చూడడం లేదని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి భారత రాజ్యాంగాన్ని ప్రజాయుద్ధ నౌక గద్దర్ అన్న రాజ్యాంగాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యపరిచి పాట,ఆట, మాట పోరాటాల పటిమతో దళిత బహుజనులను ఏకం చేసినటువంటి గద్దర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన లెజెండ్ గా మిగిలారు. ఈ కార్యక్రమంలో పి శంకర్, పోచబోయిన శ్రీహరి, యాదవ్, చిప్పల యాదగిరి, తుమ్మ శ్రీనివాస్, బండారు దేవేందర్ ,కొడకండ్ల నర్సింలు, నీరుడి స్వామి, కృపానందం, మంద పాండు, ఏఎంసీ చైర్మన్ వంటిమామిడి మోహన్, కాంగ్రెస్ నాయకులు తంబలి శ్రీనివాసు, ఎడ్ల పోచయ్య, కే భూపాల్ రెడ్డి బిఆర్ఎస్, ఎన్ సత్తయ్య పొట్ట అశోక్ కుమార్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఎడ్ల సత్యం, జీడి కంటి స్వామి, పరమేష్, ఆనంద్ నందం, గణేష్ మల్లేశం, కృష్ణ, కరుణాకర్, శివకుమార్, బాబు అంబేద్కర్ వారసులు, తదితరులు పాల్గొన్నారు.






# త్వరలోనే మున్నూరు కాపు సంఘం ఎన్నికలు


**రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య**

**ప్రజాక్షేత్రం సిద్దిపేట మే 17:** మున్నూరు కాపుల అభివృద్ధి లక్ష్యంగా మున్నూరు కాపు సంక్షేమ సంఘం పనిచేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నేత పాల సాయిరాం తో కలిసి ఆయన మాట్లాడారు. త్వరలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఎన్నికలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేసి ఎన్నికలు చేపడతామన్నారు. అయితే అన్ని గ్రామ మున్నూరు కాపు సంఘాల అధ్యక్ష కార్యదర్శులకు ఇందులో ఓటు హక్కు కల్పించామని తెలిపారు. ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మున్నూరు కాపు సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లం ఎల్లం, పట్టణ అధ్యక్షుడు ఆకుల బాలయ్య, కోశాధికారి ఆకుల రాజయ్య, కాసర్ల మురళీ, కోశెట్టి పాండు పటేల్ పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ యాదవ సంఘము నూతన కమిటీ ఎన్నిక

**నూతన అధ్యక్షులుగా బైతి రాములు**

ప్రజాక్షేత్రం సిద్దిపేట **మే17** జిల్లా యాదవ సంఘం సభ్యులందరినీ కలుపుకుని కృష్ణ యాదవ సంఘం ఫంక్షనల్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని సంఘం అధ్యక్షులు రాములు, నాయకులు ఐలయ్య యాదవ్, శ్రీహరి యాదవ్ అన్నారు. సిద్దిపేట శ్రీకృష్ణ యాదవ సంఘం ఫంక్షన్ హాల్ ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల్లో బైతి రాములు అధ్యక్షునిగా గెలుపొందారు. నూతనంగా గెలుపొందిన అధ్యక్షులు, డైరెక్టర్లను ఫంక్షన్ హాల్ సభ్యులు శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. యాదవ విద్యావంతుల వేదిక నాయకులు ఎంతో పకడ్బందీగా ఫంక్షన్ హాల్ ఎన్నికలు నిర్వహించారని తెలిపారు. ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటి ఫంక్షన్ హాల్ మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో సిద్దిపేటలో ఏర్పాటు చేశామని..ఫంక్షన్ హాల్ యాదవ సంఘ సభ్యులకు మాత్రమే కాకుండా అందరికీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రానున్న కాలంలో కమిటీ సభ్యుల సహకారంతో ఫంక్షన్ హాల్ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. 1150 మందికి గాను ఎన్నికల్లో 950 మంది సభ్యులు ఓటింగ్లో పాల్గొన్నారని.. పాల్గొన్న సభ్యులందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు పలువురు





# దేశాన్ని కాపాడే జవాన్ కు అండగా నిలిచిన హరీశన్న

ప్రజాక్షేత్రం **దుబ్బాక మే 17 న్యూస్**

దేశ సరిహద్దుల్లో పోరాడుతుంటే, సొంత ఊరిలో తన భూమి కబ్జా చేశారని జవాన్ ఆవేదన తనకు న్యాయం చేయాలంటూ సోషల్ మీడియాలో సెల్ఫీ వీడియో విడుదల విషయం తెలుసుకొని వెంటనే స్పందించిన మాజీ మంత్రి హరీష్ రావు కలెక్టర్తో ఫోన్ లో మాట్లాడి జవాన్ సమస్యను పరిష్కరించి, తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసిన హరీష్ రావు





# రాబోయే తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలి

**చార్వాక మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ చార్వాక కుమార్**

**మిరుదొడ్డి(ప్రజాక్షేత్రం):** ఏపీ సెట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను చార్వక మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ ధర్మారం కుమార్ అభినందించారు. శనివారం అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలోని చార్వాక మోడల్ పాఠశాలలో వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కట్లే రేవతి, పంజా నవ్య విద్యార్థినిలను పాఠశాలలో డిక్షనరీ అందచేసి శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ధర్మారం కుమార్ మాట్లాడుతూ విద్యార్థినిలు నర్సరీ నుండి ఐదో తరగతి వరకు తమ స్కూల్లో చదవడం జరిగింది అన్నారు. ఇదే స్ఫూర్తి తో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అలాగే జీవితంలో బాగా చదివి ఉన్నత స్థాయి లో ఎదగాలి అని తల్లిదండ్రులకు గొప్ప పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం కృష్ణ, శ్రీలత, వాణి, విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కమల్ హాసన్ 'థగ్ లైఫ్' తెలుగు ట్రైలర్ రిలీజ్..





విశ్వనటుడు కమల్ హాసన్‌మణిరత్నం కాంబోలో వస్తున్న థగ్ లైఫ్ ట్రైలర్ ను తాజాగా రిలీజ్ చేశారు. చాలా ఏళ్ల తర్వాత మణిరత్నంకమల్ కాంబోలో వస్తున్న మూవీ కావడంతో మంచి అంచనాలు ఏర్పడ్డాయి. పైగా ఇందులో శింబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. జూన్ 5న రిలీజ్ అవుతున్న సందర్భంగా తాజాగా ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ఇందులో కమల్ ఫుల్ ఎనర్జిటిక్ గా కనిపిస్తున్నాడు. ఓ గ్యాంగ్ స్టర్ పాత్రలో కనిపిస్తున్నట్టు తెలుస్తోంది. శింబును చిన్నప్పటి నుంచే కమల్ కాపాడి తన వద్దే పెంచుకుంటాడని ఇందులో చూపించారు.


ఇద్దరూ కలిసి గ్యాంగ్ స్టర్లుగా ఎదిగిన తర్వాత శత్రువులుగా మారడం అనే కాన్సెప్టును కూడా ఇందులో చూపించాడు మణిరత్నం. పైగా కమల్ హాసన్ ఇందులో చేసిన యాక్షన్ సీన్లు బాగున్నాయి. వయసు తేడా ఎక్కడా కనిపించకుండా జాగ్రత్త పడ్డాడు. యాక్షన్ సీన్లలో యంగ్ హీరోల మాదిరిగానే నటించాడు. పైగా ఇందులో త్రిష్ స్పెషల్ అట్రాక్షన్ గా ఉంది.

ఇంకో విషయం ఏంటంటే మూవీలో రొమాన్స్ కూడా బాగానే ఉన్నట్టు తెలుస్తోంది. ట్రైలర్ లోనే ఐశ్వర్య లక్ష్మీతో కమల్ లిప్ లాక్ చూపించారు. మొత్తానికి కమల్ హాసన్ వయసుతో సంబంధం లేకుండా యాక్షన్, రొమాన్స్ బాగానే చేసేస్తున్నాడు. ఈ ట్రైలర్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మరి ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

# టాలీవుడ్ షేకయ్యే కాంబో సెట్ చేసిన త్రివిక్రమ్?



టాలీవుడ్‌లో మహేష్ బాబుతో గుంటూరు కారం సినిమా చేసిన తర్వాత, త్రివిక్రమ్ అల్లు అర్జున్‌తో సినిమా చేయాలనుకున్నాడు. కానీ, అల్లు అర్జున్‌కు చెప్పిన కథ పూర్తిస్థాయిలో ఒప్పించలేకపోవడంతో, ఆయన అట్లీ సినిమా చేసేందుకు వెళ్లిపోయాడు. ఇక ఇప్పుడు వెంకటేష్‌తో త్రివిక్రమ్ ఒక సినిమా చేసేందుకు సిద్ధమవుతున్నాడు. జూలై నుంచి ఈ సినిమా పట్టాలెక్కే అవకాశం కనిపిస్తోంది. అయితే, త్రివిక్రమ్ ఈ సినిమా కోసం రామ్ చరణ్‌ను రంగంలోకి దించే ప్లాన్ చేస్తున్నాడని అంటున్నారు. దీనికి సంబంధించి వచ్చే వారం త్రివిక్రమ్, రామ్ చరణ్‌ల మీటింగ్ కూడా జరగబోతోంది. నిజానికి, త్రివిక్రమ్, రామ్ చరణ్ ఎప్పటినుంచో కలిసి ఒక సినిమా చేయాలని ప్లాన్ చేస్తున్నారు, కానీ ఎన్నో కారణాల వల్ల ఇప్పటివరకు అది వర్కౌట్ కాలేదు. ఒకవేళ త్రివిక్రమ్ చెప్పిన కథ రామ్ చరణ్‌కు నచ్చి, ఆయన ఈ సినిమా చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే, ఇది ఒక షాకింగ్ కాంబో అని చెప్పొచ్చు. ప్రస్తుతానికి రామ్ చరణ్ తేజస్ రగ్గడ్ లుక్‌లో ఉంటూ పెద్ది సినిమా కోసం షూట్ చేస్తున్నాడు. ఒకవేళ త్రివిక్రమ్ చెప్పిన కథ నచ్చితే, రామ్ చరణ్ ఆ పెద్ద సినిమా డేట్స్ నుంచే డేట్స్ అడ్జస్ట్ చేసి ఈ సినిమాకు ఇవ్వాల్సి ఉంటుంది. సంక్రాంతికి ఈ సినిమా రిలీజ్ చేయాలని అంటున్నారు. మరోపక్క, చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి చేస్తున్న సినిమా కూడా సంక్రాంతి రేసులోనే ఉంది. కాబట్టి, రామ్ చరణ్ ఈ ప్రాజెక్ట్‌లో భాగం అయితే, సినిమా కాస్త వెనక్కి వెళ్లే అవకాశం ఉంది. హారిక హాసిని సంస్థ ఈ సినిమాను నిర్మించే అవకాశం ఉంది.



# ప్యారడైజ్ సినిమా టీంలో కీలక మార్పు!

నాని హీరోగా నటిస్తున్న "ప్యారడైజ్" సినిమా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియో కలకలం రేపింది. బూతులతో సాగుతూ, నాని కెరీర్‌లోనే అత్యధిక వైలెన్స్ ఉండేలా కనిపిస్తున్న ఈ సినిమా త్వరలోనే పట్టాలెక్కనుంది. వాస్తవానికి ఇప్పటికే సినిమా షూటింగ్ దాదాపు జరిగిపోయింది, అయితే నాని "హిట్ 3" సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉండడంతో ఆయన ఇప్పటివరకు ఈ షూట్‌లో పాల్గొనలేదు.

ఈ నెల 18, అంటే రేపటి నుంచి ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ మొదలు కాబోతోంది. ఈ క్రమంలో ఈ సినిమాకు సంబంధించి ఒక కీలకమైన మార్పు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు నిజానికి జీకే విష్ణు డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీగా వ్యవహరించాల్సి ఉంది, అయితే పలు కారణాల వల్ల ఆయన ఈ సినిమా నుంచి తప్పుకున్నారు. ఆయన స్థానంలో ఇటీవల "అమరన్" అనే సినిమాతో సూపర్ హిట్ అందుకున్న సినిమాటోగ్రాఫర్ సీహెచ్ సాయి ఇప్పుడు డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ బాధ్యతలు స్వీకరించబోతున్నారు.

రేపటి నుంచి జరగబోతున్న షూటింగ్‌కు ఆయనే హాజరు కాబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు జరిగిన షూటింగ్‌లో నాని చిన్నతనం పోర్షన్‌ను షూట్ చేశారు. నాని అందుబాటులోకి రావడంతో ఇప్పుడు ఆయనపై కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# మెగాస్టార్ కు జోడిగా లేడి సూపర్ స్టార్..



అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్నా ఈ సినిమాపై ఇప్పటి నుండే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

కాగా ఈ సినిమాలో చిరు సరసన తమిళ నాడు లేడీ సూపర్ స్టార్ నయనతారను హీరోయిన్ గా ఫిక్స్ చేసారు. అందుకు సంబందించి ఓ ప్రోమోను షూట్ చేసి రిలీజ్ చేసారు మేకర్స్. వచ్చే ఏడాది సంక్రాంతికి రఫ్ఫాడించేద్దామ్ అని నయన్, అనిల్ కలిసి చెప్పిన డైలాగ్ ప్రోమోకె హైలెట్ గా నిలిచింది. గతంలో సైరా నరసింహారెడ్డి, గాడ్ ఫాదర్ చిత్రాలతో చిరుకు జోడిగా నటించింది నయన్. లాంగ్ గ్యాప్ తర్వాత మరోసారి చిరుతో స్క్రీన్ షేర్ చేసుకోబోతుంది నయన్. అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్ గా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు అనిల్ రావిపూడి. ఈ సినిమాతో వింటేజ్ చిరు ఈజ్ బ్యాక్ అనేలా వుండబోతుందనే టాక్ కూడా టాలీవుడ్ లో వినిపిస్తోంది. కాగా చిరు సినిమా కోసం నయనతార భారీ రెమ్యునరేషన్ తీసుకోబోతుందని సమాచారం. వినిపిస్తున్న టాక్ ని బట్టి ఏకంగా రూ. 18 కోట్లు మేర తీసుకుందనే టాక్ టాలీవుడ్ సర్కిల్స్ లో చక్కర్లు కొడుతుంది. ఏదేమైనా నయన్ ఉంటె ఆ క్రేజ్ వేరు. భారీ బడ్జెట్ పై తెరెకెక్కుతున్న ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330